# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శనివారం | 30-05-2026 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 5 | సంచిక:262 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## ఏపీలో 'పెద్ది' అదనపు షోలు

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో వస్తున్న స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది'. పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలతో ఈ చిత్రం జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం చిత్ర బృందానికి, పంపిణీదారులకు భారీ ఊరటనిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది.




# ప్రతి గింజనూ కొంటాం

- వరి ధాన్యం కొనుగోళ్ల జాప్యంపై మంత్రి మీడియా సమావేశం
- ప్రతిపక్షాలు కావాలనే విమర్శలు చేస్తున్నాయని మండిపాటు
- 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా

## ధాన్యం కొనుగోళ్లలో తెలంగాణ నెం.1: ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్,మే29,(నిజం చెప్తుతాం)**
ధాన్యం కొనుగోళ్ల అంశంపై ప్రతిపక్షాలు కావాలనే రాజకీయ విమర్శలు చేస్తున్నాయని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఈ ఏడాది తెలంగాణ ప్రభుత్వం వరి కొనుగోలు కోసం చేస్తున్నంత ఖర్చు భారతదేశ చరిత్రలో ఏనాడూ ఏ ప్రభుత్వమూ చేయలేదని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని స్వయంగా కేంద్ర ప్రభుత్వమే అంగీకరించిందని గుర్తు చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను దేశవ్యాప్తంగా వరి కొనుగోళ్ల జరపడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిచిందని మంత్రి వెల్లడించారు.

**చివరి గింజ వరకు కొంటాం**


రైతులను ఆదుకుంటామంటూ బీజేపీ నాయకులు క్షేత్రస్థాయిలో నాటకీయ నిరసనలు చేస్తున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరల విధానం ప్రకారమే తాము ధాన్యాన్ని సేకరిస్తున్నామని, రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ యాసంగి సీజన్ పంటలో రాష్ట్రవ్యాప్తంగా 141 లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యం పండిందని, అందులో 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అంచనా వేశామన్నారు. అయితే, కేంద్ర ప్రభుత్వం ఇందులో కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేస్తామని ముందే చెప్పిందని వెల్లడించారు. మిగిలిన అదనపు ధాన్యాన్ని రైతుల ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వమే అప్పు చేసి మరి కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు.

**తడిసిన ధాన్యం కూడా కొనుగోలు**

ఈ యాసంగి పంటలో ఇప్పటివరకు రికార్డు స్థాయిలో 62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు మంత్రి తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వమూ చేయని విధంగా రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, అక్కడ రైతులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించామని పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి ఇప్పటికే రూ.13,050 కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు.

**రవాణా కోసం ప్రత్యేక చర్యలు**

ధాన్యం రవాణాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇసుక లారీలను, అలాగే ఇతర ఫ్యాక్టరీల్లో నడిచే భారీ వాహనాలను కూడా ధాన్యం సేకరణకు ఉపయోగించాలని భావిస్తున్నట్లు మంత్రి చెప్పారు. ఇందుకోసం వాహనాలను కేటాయించాలని ఆయా యాజమాన్యాలను కోరినట్లు తెలిపారు.



### ఇరాన్‌తో ఒప్పందంపై పురోగతి

- ఇరాన్‌తో అణు ఒప్పందం ఇంకా కుదరలేదన్న జేడీ వాన్స్
- చర్చల్లో పురోగతి ఉందని వ్యాఖ్య

**ఇంటర్నెట్ డెస్క్,మే29**
ఇరాన్‌తో అణు కార్యక్రమంపై జరుపుతున్న చర్చల్లో పురోగతి కనిపిస్తోందని, అయితే ఇప్పటికీ తుది ఒప్పందం కుదరలేదని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ స్పష్టం చేశారు. గురువారం (28న) వాషింగ్టన్‌లో విలేకరులతో మాట్లాడిన ఆయన, కీలక అంశాలపై ఇరు దేశాలు దగ్గరవుతున్నప్పటికీ, ఒక సమగ్ర ఒప్పందానికి 'ఇంకా చేరుకోలేదని' వ్యాఖ్యానించారు.



### విశాఖ కేంద్రంగా కొత్త రైల్వే జోన్

- కొత్త జోన్ పరిధిలోకి విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లు
- నెరవేరిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని హామీ
- మూడు డివిజన్లకు పరిమితం కానున్న దక్షిణ మధ్య రైల్వే

**అమరావతి,మే29,(నిజం చెప్తుతాం)**
ఆంధ్రప్రదేశ్ ప్రజల దశాబ్దాల కల నెరవేరనుంది. విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటు కానున్న దేశంలోని 18వ రైల్వే జోన్ 'దక్షిణ కోస్తా రైల్వే' ) జూన్ 1 నుంచి అధికారికంగా కార్యకలాపాలు ప్రారంభించనుంది. ఈ మేరకు కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది.



### ప్రతి ఓటును కాపాడుకోవాలి

- ఎస్ఐఆర్ సమయంలో అనుసరించాల్సిన తీరుపై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్
- హాజరైన మీనాక్షి నటరాజన్ తదితర నేతలు

**హైదరాబాద్,మే29,(నిజం చెప్తుతాం)**
దేశంలోని పలు రాష్ట్రాల్లో ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్)ను పూర్తి చేసిన సంగతి తెలిసిందే. మిగిలిపోయిన రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఈ ప్రక్రియను ఈసీ ప్రారంభించింది. ఈ నేపథ్యంలో ఈ ప్రక్రియ సమయంలో అనుసరించాల్సిన తీరుపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తమ నేతలకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించింది.

## పేపర్ లీక్‌తో యువత తీవ్ర మానసిక క్షోభ

- యువతను ఇలా నిరాశపరచకూడదు
- నీట్ లీక్ వ్యవహారంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్య

**అన్ని పరీక్షలను పారదర్శకంగా నిర్వహించేందుకు కట్టుబడి ఉన్నట్లు వెల్లడి**



**న్యూఢిల్లీ,మే29,(నిజం చెప్తుతాం)**
ఎన్నో ఆశలతో 'నీట్' పరీక్ష రాసిన యువతను ఇలా నిరాశపరచకూడదని భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో జరిగిన లీక్‌ల నుంచి గుణపాఠం నేర్చుకోలేదంటూ గతవారం కేంద్ర సంస్థ ఎన్టీఏపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. తాజాగా, నీట్ పరీక్ష పేపర్ లీక్ కావడం వల్ల యువత తీవ్రమైన మానసిక క్షోభను అనుభవిస్తోందని వ్యాఖ్యానించింది.

**అఫిడవిట్ దాఖలు చేసిన ఎన్టీఏ**

ఈ ఏడాది మే 3వ తేదీన దేశవ్యాప్తంగా జరిగిన నీట్-యూజీ 2026 పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది.

## నాకు కొండంత అండగా నిలబడ్డారు

**సిద్ధరామయ్యపై డీకే ప్రశంసల వర్షం**


- సిద్ధరామయ్య రాజీనామా తర్వాత డీకే మొదటి ప్రకటన
- కలిసికట్టుగా ముందుకు సాగుతామని వెల్లడి
- సిద్ధరామయ్య మార్గదర్శకత్వం స్ఫూర్తినిస్తుందని ఆశాభావం
- భుజం భుజం కలిపి పార్టీని బలోపేతం చేశామన్న డీకే



**ఇంటర్నెట్ డెస్క్,మే29**
కర్ణాటక ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన సిద్ధరామయ్యపై ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ప్రశంసల వర్షం కురిపించారు. ఆయన కర్ణాటకకు అందించిన సేవలను కొనియాడారు. సిద్ధరామయ్య రాజకీయ ప్రస్థానం సామాజిక న్యాయానికి, పట్టుదలకు నిదర్శనమని అభివర్ణించారు. దేవుడు వరాలు లేదా శాపాలు ఇవ్వడని, కేవలం అవకాశాలు మాత్రమే ఇస్తాడని, వాటిని మనం ఎలా వాడుకుంటామనేదే ముఖ్యమని శివకుమార్ పేర్కొన్నారు.

## ఆర్బీఐ బ్యాలెన్స్ షీట్‌లో రికార్డు వృద్ధి

- రూ. 91.97 లక్షల కోట్లకు చేరిన ఆస్తులు
- ఆర్బీఐ బ్యాలెన్స్ షీట్‌లో 20.6 శాతం భారీ వృద్ధి




**న్యూఢిల్లీ,మే29,(నిజం చెప్తుతాం)**
భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) ఆస్తి-అప్పుల పట్టీ (బ్యాలెన్స్ షీట్) 2025-26 ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో వృద్ధి చెందింది. దేశీయ పెట్టుబడులు, పసిడి నిల్వలు, విదేశీ పెట్టుబడులు భారీగా పెరగడంతో, ఆర్బీఐ బ్యాలెన్స్ షీట్ పరిమాణం 20.6 శాతం పెరిగి రూ. 91.97 లక్షల కోట్లకు చేరింది. ఈ మేరకు శుక్రవారం విడుదల చేసిన వార్షిక నివేదికలో ఆర్బీఐ వివరాలను వెల్లడించింది.

## భగ్గుమంటున్న ఎండలు

**హైదరాబాద్,మే29,(నిజం చెప్తుతాం)**
దేశవ్యాప్తంగా ఎండలు భగ్గుమంటున్నాయి. అనేక ప్రాంతాల్లో 40-45 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. రికార్డు స్థాయిలో పెరిగాయని తయారీదారులు, రిటైలర్లు చెబుతున్నారు.

## అమెరికా విమానం కూల్చివేత?

- తమ గగనతలంలోకి ప్రవేశించిన విమానాన్ని కూల్చేశామని ఇరాన్ ప్రకటన
- దక్షిణ ఇరాన్‌లోని బుషెహర్ ప్రావిన్స్‌లో ఈ ఘటన జరిగిందన్న ఇరాన్ వర్గాలు
- ఇరాన్ ఆరోపణలను తీవ్రంగా ఖండించిన అమెరికా



**ఇంటర్నెట్ డెస్క్,మే29**
తమ గగనతలంలోకి ప్రవేశించిన శత్రు విమానాన్ని కూల్చివేసినట్టు ఇరాన్ సంచలన ప్రకటన చేసింది. దక్షిణ ఇరాన్‌లోని వ్యూహాత్మక బుషెహర్ ప్రావిన్స్‌లో ఈ ఘటన చోటుచేసుకుందని ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్ శుక్రవారం ఉదయం వెల్లడించింది. అయితే, ఇరాన్ వాదనలను అమెరికా వెంటనే ఖండించింది. తమ విమానాలేవీ కూలిపోలేదని, తమ వాయుసేన ఆస్తులన్నీ సురక్షితంగా, లెక్క ప్రకారమే ఉన్నాయని స్పష్టం చేసింది. బుషెహర్ ప్రావిన్స్‌లోని జామ్ ప్రాంతంలో అమెరికా విమానాన్ని తమ వాయు రక్షణ దళాలు ధ్వంసం చేశాయని స్థానిక గవర్నర్ మసూద్ తంగెస్తానీ చెప్పినట్టు ఇరాన్ మీడియా పేర్కొంది.



## హర్మూజ్ జలసంధిలో చిక్కుకున్న 2,000 నౌకలు

**ఉద్రిక్తతలు తగ్గడంతో బయటకు వచ్చేందుకు నిరీక్షణ**

**ఇంటర్నెట్ డెస్క్,మే29**
అమెరికా-ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా పర్షియన్ గల్ఫ్‌లో చిక్కుకుపోయిన దాదాపు 2,000 వాణిజ్య నౌకలు హర్మూజ్ జలసంధి నుంచి బయటకు వచ్చేందుకు ఎదురుచూస్తున్నాయని అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ వెల్లడించారు.

## శ్రీశైలంలో స్పర్శ దర్శనాలు రద్దు


**స్వామి వారి అలంకార దర్శనాలకు మాత్రమే అనుమతి**



**ఇంటర్నెట్ డెస్క్,మే29**
ప్రముఖ శైవ క్షేత్రం శ్రీశైలంలో నేటి నుంచి స్పర్శ దర్శనాలను రద్దు చేస్తున్నట్టు ఆలయ ఈవో శ్రీనివాసరావు ప్రకటించారు. నేటి నుంచి సోమవారం వరకు స్పర్శ దర్శనాలు ఉండవని ఆయన తెలిపారు. కేవలం స్వామి వారి అలంకార దర్శనాలకు మాత్రమే అనుమతి ఉంటుందని చెప్పారు.

## అజ్మీర్‌లో దారుణం

**నలుగురు కుటుంబ సభ్యులను చంపి.. కారులో కాల్చేసిన మహిళ!**



**ఇంటర్నెట్ డెస్క్,మే29**
రాజస్థాన్‌ను ఉలిక్కిపడేలా చేసిన దారుణ ఘటనలో పోలీసులు ఓ మహిళను అరెస్ట్ చేశారు. కుటుంబ కలహాల నేపథ్యంలో మాజీ సర్పంచ్ అయిన తన భర్త, అత్త సహా నలుగురు కుటుంబ సభ్యులను ఆమె అత్యంత కిరాతకంగా హత్య చేసింది. అనంతరం హత్యలను రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు మృతదేహాలను ఓ స్కార్పియో వాహనంలో ఉంచి నిప్పంటించింది.

## ఇరాన్‌కు ట్రంప్ రెడ్‌లైన్స్

- ఇరాన్‌తో అణు ఒప్పందంపై మూడు కఠిన షరతులు విధించిన ట్రంప్
- శుద్ధి చేసిన యురేనియం నిల్వలపై ప్రధానంగా దృష్టి



**ఇంటర్నెట్ డెస్క్,మే29**
ఇరాన్‌తో అణు ఒప్పందం విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన వైఖరిని స్పష్టం చేశారు. ఇరాన్ వద్ద ఉన్న అత్యధిక శుద్ధి చేసిన యురేనియం నిల్వల విషయంలో మూడు కఠినమైన షరతులను (రెడ్ లైన్స్) విధించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న తాత్కాలిక కాల్పుల విరమణను పొడిగించి, ఆ ప్రాంతంలో స్థిరత్వం తీసుకువచ్చేందుకు దౌత్యపరమైన చర్చలు తీవ్రమైన నేపథ్యంలో ట్రంప్ ఈ డిమాండ్లను ముందుకు తెచ్చారు.

# విదేశీ నేతలకు 'మెలోడీ'.. స్వదేశీ ప్రజలకు 'ధరల' వేడి!






**ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు బి. శ్రీకాంత్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 29 (నిజం చెపుతాం)ఇటీవల భారత ప్రధాని నరేంద్ర మోడీ, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని కి 'మెలోడీ' చాక్లెట్ ఇవ్వడం దేశవ్యాప్తంగా పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఆ అంశాన్ని ప్రజలకు గుర్తు చేస్తూ వనపర్తి ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఈ వినూత్న నిరసనకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు బి. శ్రీకాంత్ మాట్లాడుతూ:"కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అంతర్జాతీయ వేదికలపై విదేశీ ప్రతినిధులకు తీపి చాక్లెట్లు పంచుతూ ఆనందిస్తోంది. కానీ, అదే సమయంలో దేశంలోని సామాన్య, మధ్యతరగతి ప్రజలపై మాత్రం పెట్రోల్, డీజిల్ ధరల భారాన్ని మోపుతూ వారి జీవితాలను చేదుగా మారుస్తోంది. విదేశీ నేతలకు 'మెలోడీ' పంచే ప్రధాని గారికి, స్వదేశంలో సామాన్యుడి 'గోడు' ఎందుకు వినిపించడం లేదు?" అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించే వరకు ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో పోరాటాలు ఆపబోమని బి. శ్రీకాంత్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎన్ ఎస్ యు ఐ ముఖ్య నాయకులు, అనిల్ కుమార్ అబ్రార్,శివ కుమార్ , శరత్ ,రాకేష్ , నరేష్ , శివ , మధు , మన్యం రఘు శివాజీ , అమర్ , జునైద్ , శ్రీకాంత్ చారి , కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో వాహనదారులు పాల్గొని నిరసనకు మద్దతు తెలిపారు.

# అనాథ వృద్ధురాలికి అంత్యక్రియలు నిర్వహించిన మురళి

**మానవత్వం చాటుకున్న సామాజిక కార్యకర్త**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 29 (నిజం చెపుతాం)సమాజంలో బంధాలు, అనుబంధాలు మృగ్యమైపోతున్న ఈ రోజుల్లో మానవత్వాన్ని చాటిచెప్పే ఒక హృదయ విదారక, అదే సమయంలో స్ఫూర్తిదాయకమైన సంఘటన చోటుచేసుకుంది. దిక్కులేని స్థితిలో మరణించిన ఒక అనాథ వృద్ధురాలికి సామాజిక కార్యకర్త మురళి దగ్గరుండి అంత్యక్రియలు నిర్వహించి, సమాజానికి ఆదర్శంగా నిలిచారు. వివరాల్లోకి వెళ్తే... యాదవ కులానికి చెందిన బాలకృష్ణమ్మ (85) అనే వృద్ధురాలు ఒంటరిగా నివసిస్తోంది. ఆమెకు భర్త గానీ, పిల్లలు గానీ లేకపోవడంతో పూర్తిగా అనాథగా మారింది. కనీసం ఆదరించే వారు కూడా లేని స్థితిలో, నిన్న రాత్రి సుమారు 7:30 గంటల సమయంలో ఆమె తన నివాసంలోనే తుదిశ్వాస విడిచారు. ఆమె మరణించిన విషయం ఈరోజు ఉదయం వరకు ఎవరికీ తెలియరాలేదు. ఉదయాన్నే విషయం తెలుసుకున్న ఇరుగుపొరుగున ఉండే సామాజిక కార్యకర్త మురళి తక్షణమే స్పందించారు. వృద్ధురాలి పరిస్థితిని చూసి చలించిపోయిన ఆయన, ఆలస్యం చేయకుండా తానే స్వయంగా బాధ్యత తీసుకున్నారు. అనంతరం కొంతమంది దూరపు బంధువులు అక్కడికి చేరుకున్నప్పటికీ, మురళి అంతకుముందే అంత్యక్రియలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి, కర్మకాండలను గౌరవప్రదంగా ముగించారు. అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించి తన ఉదార స్వభావాన్ని చాటుకున్న మురళిని స్థానికులు ఎంతగానో అభినందిస్తున్నారు.

# ప్రకృతి సంపదను దోచుకుని,కొల్లగొట్టే మాఫియాలపై కఠినతరమైన చర్యలు తీసుకోవాలి.

**ఇటుక ధర పేదలకు అందుబాటులో ఉండేలా,ప్రభుత్వమే చర్యలు తీసుకోవాలి.**




వేములవాడ మే 29 ( నిజంచెపుతాం )ఇటుక బట్టి యాజమాన్యాలపై చర్యలు తీసుకొని అక్రమ మట్టి తరలింపు పై కొరడా జులిపించాలి. అడ్డు అదుపు లేకుండా ఇటుక ధరలు పెంచి సామాన్యుడు నడ్డి విరిచిన చోద్యం చూస్తున్న ప్రభుత్వ పాలకవర్గాలు. పేదల ప్రభుత్వమని ఎలా చెప్పుకుంటారు. మండల సిపిఎం పార్టీ డిమాండ్. చెరువుల మట్టిని, కాలువల మొరం,,ఇసుక మాఫియా,చెట్ల విధ్వంసాన్ని,ప్రకృతి సంపదను దోచుకునే మాఫియాలపై ఉక్కు పాదం మోపకుంటే రాబోయే రోజులలో ప్రకృతి విధ్వంశాలకు మనమే కారణభూతామ్ అవుతాం. రాబోయే రోజుల్లో ఈ విధ్వంసానికి అడ్డుకట్ట వెయ్యకపోతే పేద వర్గాలకు,మధ్య తరగతి వర్గాలకు జాతి సంపద ఆందకుండా కేవలం సంపన్న వర్గాలకే పరిమితమై మన పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలు ఎటు తోచని దిక్కులేని పరిస్థితులలో నిలబడే పరిస్థితి దాపురిస్తుంది.. సంపన్న వర్గాలకు,జాతి సంపాదన దోచుకునే మాఫియాలకు ఈరోజు ప్రభుత్వాలు, పాలకులు,దగ్గర ఉండి కార్పెట్ పరుస్తూ వెన్నుదన్నుగా నిలుస్తున్నాయి. కానీ ఈరోజు అదే ప్రభుత్వాలు పేదవాళ్లకు, మధ్యతరగతి వర్గాల ప్రజలకు చెరువులోని మట్టిని కావాలనుకున్న, కాల్వ గట్టును మొరం కావాలనుకున్న, వాగులోని ఇసుక కావాలన్నా అరకొర పరిమితులు విధిస్తూ అనేక నిబంధనలు విధిస్తూ,అడ్డంకిగా మారుతున్న య్. ఈ స్థితి మారాలి. పేద మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే ఇసుక, ఇటుక,స్టీలు,సిమెంటు, తదితర నిర్మాణరంగం వస్తువులపై ప్రభుత్వము ధరలు తగ్గించి ఒక స్థితికరణ ఉండే విధంగా ప్రభుత్వం నిరంతర పర్యవేక్షణలో ఉండేటట్టుగా చర్యలు తీసుకుంటే పేద మధ్యతరగతి ప్రజలకు న్యాయం చేసిన వాళ్ళం అవుతాం.. పాలకులారా ఇప్పటికైనా మేల్కొనండి పేద మధ్యతరగతి బలహీన వర్గాల వైపు నిలబడి వారి జీవితాలలో మార్పును కోరుకుందాం. ధరలు నియంత్రణకు కళ్లెం వేద్దాం.

# వేములవాడ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఐకెపి సెంటర్ల సందర్శన.





వేములవాడ మే 29 ( నిజం చెపుతాం )ఈసందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రైతును రాజు చేద్దాం అని మాటల్లో చెప్పడమే తప్ప రైతుల కష్టాలను పట్టించుకున్న పాపాన పోవడం లేదని మండిపడ్డారు మొన్నటి వరకు కూడా రైస్ మిల్లుల సందర్శన అని లారీలు రెడీ పెట్టినమని పేపర్ ప్రకటనలు ప్రెస్ ప్రకటనలు ఇచ్చిన అధికారులు స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ వైపు గత 15 రోజుల నుంచి ఇక్కడ రైతులు వడ్లు ఆరబోసుకుంటూ ఎదురుచూస్తున్నది కనిపించట్లేదని అన్నారు. వెంటనే ఇక్కడ ఉన్న వడ్లకు సరిపడా లారీలను కూలీలను ఏర్పాటు చేసి లోడింగ్ చేపియాలని అన్నారు అలాగే ఒక్కొక్క రైస్ మిల్ వద్ద అన్ లోడింగ్ లో ఉన్న లారీలను అన్లోడ్ చేపించి రైతులకు మేలు చేయాలని లేదంటే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం ఏర్పాటు చేస్తామని అన్నారు నాయకులు రేగుల శ్రీకాంత్ రేగుల మల్లికార్జున్ కట్కం శ్రీనివాస్ మాటాడుతూ ప్రభుత్వం వెంటనే లారీలను ఏర్పాటు చేసి కొనుకోలు చేయాలని ఫోటోలకు పోజులు ఇస్తూ జిల్లా వ్యాప్తంగా 234 ఐకెపి సెంటర్లు ప్రారంభించిన ఫోజులకు మాత్రమే అన్నట్లు ఉంది అన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వంగల శ్రీనివాస్ నాయకుల గుడిసె మనోజ్ పిన్నింటి హనుమన్లు ఆకుల దాము అన్నం నరసయ్య రేనీ కింద అశోక్ వాసం మల్లేశం బుర్ర మనీష్ తదితరుల పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



వేములవాడ మే 29 ( నిజంచెపుతాం )మన ప్రగతి మే 29/రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని 2, 3 వార్డుల్లో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అన్నారు. మహిళ సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులతో పాటు గర్భిణీలు, బాలింతలకు మెరుగైన సేవలు అందుతాయని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫుల్కం రాజు, వ్యవసాయ కమిటీ చైర్మన్ రెడ్డి రాజు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో విషాదం..



వేములవాడ మే 29 ( నిజం చెపుతాశీ)సిరిసిల్లలో విషాదం నెలకొంది. 27వ వార్డు కౌన్సిలర్ కాసర్ల పద్మ కన్నుమూశారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె.. కరీంనగర్ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. గత మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేసి కాసర్ల పద్మ గెలుపొందారు. దీంతో కుటుంబసభ్యులు ఆమెను కరీంనగర్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడే చికిత్స పొందుతున్న సమయంలో గుండెపోటు రావడంతో ఆమె మరణించారు.

# మహిళలపై జరుగుతున్న దాడులపై జిల్లా కలెక్టర్ స్పందించాలి..






**---- మహిళా సెక్యూరిటీ గార్డ్స్ పై దాడి చేసిన కేసులో తక్షణమే షార్టిట్ వేసి అరెస్టు చేయాలి**

కాకినాడ, మే 29 (నిజం ప్రతినిధి): ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్డ సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం కాకినాడ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని నిరసన ధర్నా జరిగింది. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో మార్చి 6 నజరిగిన మహిళా సెక్యూరిటీ గార్డ్స్ దాడి పై జిల్లా కలెక్టర్ గారు స్పందించాలని పూర్తిస్థాయిలో విచారణ చేయించాలని, బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని, ఇలాంటి దాడులు మరలా జరగకుండా ఎఫ్ఐఆర్లో పేర్లను చేర్చాలని, విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ పై దాడులు చేయడం సిగ్గుచేటని, దోషులను తక్షణమే అరెస్టు చేయాలని నినాదాలు చేయడం జరిగింది. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ జి జి హెచ్ లో విధులు నిర్వహిస్తున్న మహిళ సెక్యూరిటీ గార్డ్స్ పై మార్చి 6 వ తారీఖున దాడి జరిగి సుమారుగా మూడు నెలలు 3 జరుగుతుందని తక్షణమే దాడి చేసిన వారిపై చార్జిషీట్ వేసి తక్షణమే అరెస్టు చేయాలని, దాడి చేసిన వారిలో ఆర్ఎంసిలో పనిచేస్తున్న సేరు దర్గా చెల్లి శివగంగా, తన కుమారుడు బయటి నుంచి వచ్చిన రౌడీల పేర్లను ఎఫ్ఐఆర్లో చేర్చాలని, చార్జిట్లో ఉన్న శివగంగ రంగరాయ మెడికల్ కాలేజీలో పనిచేస్తుంది తక్షణమే విధులకు చేయాలని ప్రసాద్ డిమాండ్ చేశారు... ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి అంటేనే పేద ప్రజల ఆసుపత్రిని సుమారు రోజుకు మూడు వేలకు పైనే వైద్య సేవల నిమిత్తం ఆస్పత్రికి వస్తూ ఉంటారని, అటువంటి వారందరూ చూస్తుండగానే రామలక్ష్మి, రాజులపై దాడి జరిగిందని, ప్రశాంతంగా ఉండే ఆసుపత్రిలో ఇలాంటి గొడవలు సృష్టిస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని, మహిళలపై జరిగే దాడులను అరికట్టాలని ఆయన అన్నారు. ధర్నా అనంతరం డిఆర్ఓ గారికి వినతిపత్రం అందజేయడం జరిగిందని, ఎస్సీ ఎస్టీ కేసును పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయాలని డి.ఎస్.పి గారిని కలిసి సమస్యను వివరించామని ఎఫ్ఐఆర్లో నమోదు కాని పేర్లు చేర్చామని కోరడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎన్. అనిల్ కుమార్, మధు,కాటూరి రాజు, శ్రీవల్లి, లోవ, వెన్నకోటి శ్రీదేవి, వి శ్రీనివాస్, డి రాజేష్, తదితరులు పాల్గొన్నారు


# వలిగొండ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**-పెట్రోలింగ్, ప్రజా ఫిర్యాదులపై సిబ్బందికి కీలక ఆదేశాలు**

**-శాంతి భద్రతలను కాపాడడం, ప్రజలకు రక్షణగా నిలవడమే మా ప్రథమ ప్రాధాన్యత**

**-జిల్లా ఎస్పీ ఆక్షాన్స్ యాదవ్**






వలిగొండ మే 29 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా సూపరింటెంట్ ఆక్షాన్స్ యాదవ్ శుక్రవారం వలిగొండ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. స్టేషన్ పనితీరు, సిబ్బంది క్రమశిక్షణ, అత్యవసర సమయాల్లో స్పందించే పనితీరు ఆయన స్వయంగా పరిశీలించారు. స్టేషన్లోని రిసెప్షన్ కౌంటర్, క్రైమ్ విభాగం, జనరల్ డైరీ నిర్వహణను ఎస్పీ నిశితంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్ కు చెందిన పెట్రోలింగ్ కార్లు, బ్లూ కోల్ట్స్ వాహనాల స్థితిగతులను, వాటి సంసిద్ధతను ఎస్పీ నిశితంగా తనిఖీ చేశారు. వాహనాలలోని సైరన్లు, కమ్యూనికేషన్ సెట్లు, జిపిఎస్ వ్యవస్థల పనితీరును అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. దర్యాప్తును వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా చార్జిషీట్లు దాఖలు చేయాలని దర్యాప్తు అధికారులను ఆదేశించారు. నేరాలు జరగడానికి ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో బ్లూ కోల్ట్స్, పెట్రోలింగ్ వాహనాలు నిరంతరం గస్తీకాయాలి. ప్రజల్లో పోలీసులకు నమ్మకం పెంచేలా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలి. స్టేషన్ కు వచ్చే బాధితులకు తక్షణమే సహాయం అందించాలి. అర్హత గల ఫిర్యాదులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో ఎలాంటి జాప్యం చేయకూడదు. శాంతి భద్రతల పరిరక్షణలో, విధులో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని పి ఎస్ పి హెచ్చరించారు.

# ఏఐ వచ్చినా ఉద్యోగాలు తీసేయం..

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ఆటోమేషన్ కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ భద్రతపై ఆందోళనలు పెరుగుతున్న తరుణంలో చైనాకు చెందిన ఈ-కామర్స్ దిగ్గజం జెడి.కామ్ (జీణ.ఌశీఎ) తన ఉద్యోగులకు చారిత్రక హామీ ఇచ్చింది. ఏఐ, రోబోటిక్స్ టెక్నాలజీల వల్ల ఏ ఒక్క ఫ్రంట్‌లైన్ ఉద్యోగిని కూడా విధుల నుంచి తొలగించబోమని కంపెనీ వ్యవస్థాపకుడు, సీఈవో లియు చియాంగ్‌డాంగ్ (రిచర్డ్ లియు) స్పష్టం చేశారు. సుమారు 9 లక్షల మంది ఉద్యోగులకు ఆయన ఇచ్చిన ఈ భరోసా ఇప్పుడు అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. ఈ నెల 27న జరిగిన కంపెనీ అంతర్గత సమావేశంలో లియు ఈ కీలక ప్రకటన చేశారు. టెక్నాలజీ వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ, తమ కంపెనీలో పనిచేస్తున్న లక్షలాది మంది బ్లూ-కాలర్ కార్మికులు సహా అందరి ఉద్యోగాలను కాపాడటానికి అన్ని విధాలా ప్రయత్నిస్తామని ఆయన తెలిపారు. ముఖ్యంగా, డెలివరీ సిబ్బంది, గిడ్డంగుల (వేర్‌హౌస్) నిర్వాహకులు వంటి ఫ్రంట్‌లైన్ కార్మికుల ఉద్యోగాలకు పూర్తి భద్రత కల్పిస్తామని ఆయన స్పష్టమైన హామీ ఇచ్చారు."యంత్రాల కారణంగా ఉద్యోగాలు కోల్పోయిన ఒక్క ఫ్రంట్‌లైన్ వర్కర్‌ను కూడా జెడి.కామ్ తొలగించదు" అని లియు తేల్చిచెప్పారు. టెక్నాలజీ కారణంగా ప్రభావితమయ్యే ఉద్యోగులకు అవసరమైన శిక్షణ ఇచ్చి, వారిని ఇతర విభాగాల్లోకి బదిలీ చేస్తామని వివరించారు.

# ఈనెల 31న హైదరాబాదులో జరిగే ఉద్యమకారుల ప్రతినిధి సభను జయప్రదం చేయండి

**-జోగు అంజన్న**



వలిగొండ మే 29 (నిజం చెపుతాం)ఈనెల 31న బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగే ఉద్యమకారుల ఫోరం ప్రతినిధుల సభకు ఉద్యమకారులు అందరు హాజరై జయప్రదం చేయాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఉద్యమకారుల ఫోరం ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నిలబెట్టేందుకు ఉద్యమకారులను గుర్తించేందుకు కేకే కంపెనీ వేయడం హర్షనీయమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేకే కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆదివారం కేకే కమిటీ ముఖ్య నాయకులు ఉద్యమకారుల ఫోరం ప్రతినిధులతో భేటీలో పాల్గొని ఉద్యమకారుల ఫోరం నాయకుల సలహాలు సూచనలు స్వీకరిస్తారు. కావున ఉద్యమకారులందరూ హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు గంధ మల్ల బాలయ్య, జిల్లా కార్యదర్శి బత్తిని రవీందర్ గౌడ్, కదిరేణి స్వామి,మల్లం వెంకటేశం,బొడిగె సుదర్శన్,ఐటి పాముల పుష్పమ్మ, ఎక్కల దేవి శ్రీనివాస్, కొండూరు సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కేశంపేట మండల కేంద్రానికి మంత్రి వాకిటి శ్రీహరి పర్యటన




కేశంపేట మే 29 (నిజం చెపుతాం)కేశంపేట మండల కేంద్రంలో ఎడ్యుకాజ్ స్కూల్లో ఫుట్ బాల్ ఛాంపియన్షిప్ 2026 విన్నర్స్ కి బహుమతులు అందించడం జరుగుతుంది. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ చదువుతోపాటు ఆటపాటలు కూడా అవసరమని అన్నారు,ఆటలు శ్రద్ధగా ఆడితే విజయం సాధ్యపడుతుందని విద్యార్థులకు సూచన ఇచ్చారు.ప్రపంచాన్ని మర్చిపోయి ఎండక వానఅనక పట్టుదలతో ఆటలు ఆడితే ప్రపంచం మనని గుర్తిస్తుందని విద్యార్థులకు ఆయన సలహాలు ఇచ్చారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు ఆటపాటల్లో రాణించాలని ఆటలు ఆడితే ఫిజికల్ ఫిట్నెస్ గా ఉంటుందని ఆయన అన్నారు,విద్యార్థుల క్రీడా విభాగంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో అభివృద్ధి పథంలో తీసుకుపోవడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. మండల కేంద్రంలో చర్చించి క్రీడాలకు సంబంధించిన అవసరాలను గుర్తించి మా దృష్టికి తీసుకురావలసిందిగా కోరారు.క్రీడ విభాగంలో గ్రామీణ విద్యార్థులకు క్రీడా పరంగా ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు.వేముల నర్వ గ్రామంలో మంత్రి వాకిటి శ్రీహరి ,ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మొదటి వార్డులో సీసీ రోడ్డుకు గ్రామ సర్పంచ్ పల్లె ముని సువర్ణ చిన్న నరసింహులు ఆధ్వర్యంలో భూమి పూజ చేయడం జరిగింది. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఆ యొక్క సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడం గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కేశంపేట మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, కేశంపేట మండలం అధ్యక్షులు రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, కర్ణాకర్ రెడ్డి, రమణ గౌడ్, కొండారెడ్డిపల్లి సర్పంచ్ ఆనంద్, వేములనర్వ మల్లేష్ యాదవ్, ఆనంద్, మోటి శ్రీకాంత్, ఆవ రాఘవేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దౌల్తాబాద్ మండలంలోని మందాపూర్ గ్రామంలో తల్లి ప్రేమకు నిలువెత్తు నిదర్శనం

## - ఈ సృష్టిలో అమ్మ ప్రేమ చాలా గొప్పది



దుబ్బాక ఇన్చార్జ్ 29(నిజం చెపుతాం )దౌల్తాబాద్ మండల పరిధిలోని మందాపూర్ గ్రామంలో, ఓ తల్లి తన చిన్నారిపై చూపిస్తున్న అపారమైన ప్రేమ ప్రతి ఒక్కరినీ కదిలిస్తోంది. తన కొడుకును ఒడిలో ఎత్తుకుని ప్రేమగా పాలు తాగిపిస్తూ, ముద్దుగా చూసుకుంటున్న ఆ తల్లి మమకారం గ్రామ ప్రజలను భావోద్వేగానికి గురిచేస్తోంది.తల్లి ప్రేమ అనేది ప్రపంచంలో ఎలాంటి సంపదతోనూ పోల్చలేనిది. తన బిడ్డ ఆకలిగా ఉండకూడదని, ఆరోగ్యంగా పెరగాలని తల్లి చేసే ప్రతి చిన్న ప్రయత్నం ఆమె ప్రేమకు ప్రతీకగా నిలుస్తుంది. మాదాపూర్ గ్రామానికి చెందిన ఈ తల్లి తన కుమారుడిని ఎంతో ఆప్యాయంగా చూసుకుంటూ, ప్రేమతో పెంచుతున్న తీరు అందరికీ ఆదర్శంగా మారింది.గ్రామ పెద్దలు మాట్లాడుతూ, “తల్లి ప్రేమకు సాటి ఈ లోకంలో మరేదీ లేదు. బిడ్డ కోసం తల్లి పడే కష్టం, చూపించే మమకారం దేవుడి వరం లాంటిది” అని అభిప్రాయపడ్డారు.ఈ హృద్యమైన దృశ్యం చూసిన ప్రతి ఒక్కరూ “అమ్మ ప్రేమ గొప్పది... తల్లి ప్రేమ అమృతంతో సమానం” అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. తల్లి ఒడిలో పెరిగే పిల్లలు ప్రేమ, మానవత్వం, అనురాగం విలువలను తెలుసుకుంటారని గ్రామస్తులు పేర్కొన్నారు.“అమ్మ ఉన్న ఇల్లు ఆనందాల నిలయం... తల్లి ప్రేమ ఉన్న చోటే నిజమైన స్వర్గం” అంటూ మందాపూర్ గ్రామంలో ఈ సంఘటన చర్చనీయాంశంగా మారింది. గ్రామ ప్రజల ఆనందం వ్యక్తం చేశారు

# ఊర్కొండ వ్యవసాయ ఇన్‌పుట్ దుకాణాలను తనిఖీ

**- ఏవో దీప్తి. స్థానిక ఎస్సై రమాదేవి ఆధ్వర్యంలో తనిఖీలు**




ఊర్కొండ 28 నిజం చెపుతాం నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం కేంద్రంలోఈ రోజు ఊర్కొండ మండలంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో, ఊర్కొండ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్(వా.×) రమాదేవి తో కలిసి మండలంలోని వ్యవసాయ ఇన్‌పుట్ దుకాణాలను తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలలో నకిలీ విత్తనాలు, ఎరువుల నిల్వలు, పురుగుమందుల ఉత్పత్తులను పరిశీలించడంతో పాటు డీలర్ల స్టాక్ రిజిస్టర్లు, బిల్ పుస్తకాలు మరియు విక్రయ రికార్డులను తనిఖీ చేయడం జరిగింది.డీలర్లకు Seed Act--1966, Essential Commodities Act--1955 **కింద** Fertilizer Control Order--1985 మరియు Insecticides Act--1968 నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించడం జరిగింది.అలాగే,లి దుకాణంలో లైసెన్స్‌ను స్పష్టంగా ప్రదర్శించడం,లి స్టాక్ బోర్డులను ప్రదర్శించడరైతులకు తప్పనిసరిగా కొనుగోలు బిల్లులు ఇవ్వడం,రికార్డులను సక్రమంగా నిర్వహించడం వంటి అంశాలపై సూచనలు ఇవ్వడం జరిగింది.నకిలీ లేదా అనధికార వ్యవసాయ ఇన్‌పుట్ల విక్రయాలు జరిపిన పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఇన్‌పుట్లు అందేలా చర్యలు కొనసాగుతాయి.

# కేశంపేట మండల కేంద్రంలో వివిధ గ్రామాలలో శంకుస్థాపన లో పాల్గొన్న వీర్లపల్లి శంకర్

కేశంపేట మే 29 (నిజం చెపుతాం)కేశంపేట మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన వీర్లపల్లి శంకర్, అల్వాల గ్రామంలో మహిళా సమైక్య భవనం అంగన్వాడి కేంద్రం నూతన ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహప్రవేశం ప్రారంభం చేయడం జరిగింది, పాటిగడ్డ గ్రామంలో గ్రామపంచాయతీ వనం ప్రారంభం చేయడం జరిగింది,మండలంలో వివిధ గ్రామాలలో అభివృద్ధికి ఎల్లవేళలా సహకరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కేశంపేట మండల కేంద్రంలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం గమనించి నూతన డ్రైనేజీ ఏర్పాటు చేయుటకు శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి విశాల శ్రావణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనుమగల రమేష్ కేశంపేట సర్పంచ్ బొజ్జం సంతోష శ్రీశైలం , మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, అల్వాల్ సర్పంచ్ సురేష్ రెడ్డి, భోదనం పల్లి సర్పంచ్ నగేష్, దత్తాయపల్లి సర్పంచ్ భాస్కర్, నిడదవెల్లి సర్పంచ్ భాస్కర్,కోడూరు రాములు, పర్వతాలు,వేముల మల్లేష్ యాదవ్, తుక్కుగూడ ఆనంద్, అనసూయమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# రాయిపల్లి శివారులో బయటపడిన నిజాం కాలం నాటి పురాతన డ్యాంను పరిశీలించిన ఎమ్మెల్యే డా. పట్లోళ్ల సంజీవరెడ్డి



నారాయణఖేడ్ మే 29(నిజం చెపుతాం)నారాయణఖేడ్ నియోజకవర్గం మానూర్ మండలం రాయిపల్లి గ్రామ శివారులో సింగూర్ ప్రాజెక్టు మరమ్మత్తుల నేపథ్యంలో నీటి మట్టం తగ్గడంతో నిజాం కాలం నాటి పురాతన డ్యాం బయటపడింది. ఈ విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డా. పట్లోళ్ల సంజీవరెడ్డి శుక్రవారం ఆ ప్రాంతాన్ని స్వయంగా సందర్శించి డ్యాం నిర్మాణాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.

**ఎమ్మెల్యే గారి పరిశీలన - ముఖ్యాంశాలు:**

రైతులతో చర్చ: స్థానిక రైతులతో సమావేశమై పాత డ్యాం చరిత్ర, నీటి నిల్వ సామర్థ్యం, వ్యవసాయానికి ఉపయోగపడే విధానంపై చర్చించారు.నూతన డ్యాం ఆలోచన: ఈ పురాతన డ్యాం పునాదిగా చేసుకొని అత్యాధునిక సాంకేతికతతో కొత్త డ్యాం లేదా “రబ్బర్ డ్యాం” నిర్మిస్తే వందల ఎకరాలకు సాగునీరు అందించవచ్చని అభిప్రాయపడ్డారు. అధికారులకు ఆదేశం: నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి, ఈ ప్రాంతంలో కొత్త డ్యాం నిర్మాణానికి సాధ్యాసాధ్యాలపై సమగ్ర సాంకేతిక సర్వే చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

**ఎమ్మెల్యే డా. పట్లోళ్ల సంజీవరెడ్డి గారి మాటల్లో:**

“నిజాం కాలం నాటి ఈ పురాతన డ్యాం బయటపడటం ఈ ప్రాంత రైతులకు ఒక మంచి పరిణామం. ఈ పాత నిర్మాణాన్ని ఉపయోగించుకుంటూ ఇక్కడ నూతన డ్యాం లేదా రబ్బర్ డ్యాం నిర్మిస్తే, చుట్టుపక్కల వందలాది ఎకరాలకు సాగునీరు అందడమే కాకుండా భూగర్భ జలాలు భారీగా పెరుగుతాయి. దీనిపై వెంటనే సర్వే చేయించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతాం.”ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నీటిపారుదల శాఖ సిబ్బంది, రాయిపల్లి గ్రామ రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నారాయణఖేడ్ మే29(నిజం చెపుతాం)నారాయణఖేడ్ మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలో శుక్రవారం నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి విస్తృతంగా పర్యటించారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. అనంతరం గ్రామంలో చేపట్టనున్న పలు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ...

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలపడమే తమ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, అందులో భాగంగానే లింగాపూర్ గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం మరియు ఇతర అభివృద్ధి పనులను వేగవంతం చేశామని తెలిపారు.

ప్రజలకు తాగునీరు, రవాణా సౌకర్యాలు, మెరుగైన విద్యుత్ సరఫరా అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని వివరించారు. రాబోయే రోజుల్లో లింగాపూర్ గ్రామానికి మరిన్ని నిధులు మంజూరు చేసి,అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రుక్మిణి హనుమండ్లు,గ్రామ పంచాయతీ పాలకవర్గం, తాహెర్ అలీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు,పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,మండల పరిధిలోని వివిధ శాఖల అధికారులు, సంజీవులు, గోస్కె సురేష్ సర్పంచ్లు,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# షార్ట్‌సర్క్యూట్‌తో బొలెరోలో తీసుకు వెళుతున్న గడ్డి దగ్ధం





నారాయణఖేడ్ మే29(నిజం చెపుతాం)సంగారెడ్డి జిల్లా: నారాయణఖేడ్ మండల్ తుర్కపల్లి గ్రామంలో శుక్రవారం బొలెరో వాహనంలో పీర్ల తండా కు చెందిన రైతు రాజు, తన పశువుల మేత కోసం తుర్కపల్లి కి చెందిన రైతు భూపాల్ రెడ్డి నుండి, గడ్డిమోపులను ఖరీదు తీసుకొని బొలెరో వాహనంలో తరలిస్తుండగా డ్రైవర్ విద్యుత్ తీగలను గమనించకుండా బండిని తోలడంతో అగ్నిప్రమాదం సంభవించింది. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి బొలెరో వాహనంలో ఉన్న గడ్డి కాలిపోవడం జరిగింది. అక్కడే ఉన్న స్థానికులు పక్కనే బోర్ మోటర్ ఆన్ చేసి గడ్డిమోపులను కింద పడేయడంతో వాహనంకు ఎలాంటి ప్రమాదం జరగలేదు.సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజిన్లతో ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అప్పటికే బొలెరోలో ఉన్న గడ్డి మొత్తం దగ్ధమయ్యాయి.ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. అయితే సుమారు రూ.10 వేల మేర ఆస్తినష్టం సంభవించినట్లు యజమాని ఆవేదన వ్యక్తం చేశారు.

# అకాల వర్షాలతో తడిసిన ధాన్యం తరలింపు వేగవంతం: కలెక్టర్ దీపక్ తివారి



నిజం చెపుతాం ( పరిగి ) మే 29యాసంగి 2025-26 సీజన్‌లో అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రాల్లో సుమారు 120 మెట్రిక్ టన్నుల ధాన్యం తడిసిందని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి తెలిపారు.రైతులకు నష్టం జరగకుండా అదనపు లారీలు, ట్రాక్టర్లతో తడిసిన ధాన్యాన్ని వెంటనే పారా బాయిల్డ్ మిల్లులకు తరలించారు.ఒకే రోజు 120 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లులకు విజయవంతంగా తరలించారు.పరిగి మండలం సుల్తాన్‌పూర్, దౌల్తాబాద్ మండలం బాలంపేట, మోమిన్‌పేట మండలం మేకవనంపల్లి, కుల్కచెర్ల మండలం ముజాయిద్‌పూర్ ్రాజ కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని అధికారులు పరిశీలించి మిల్లులకు పంపారు.రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ధాన్యాన్ని సురక్షితంగా తరలించి మీూ చెల్లింపులు త్వరగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు, రవాణా ప్రక్రియను యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తోందన్నారు.

# వీవోఏ ల సమ్మెకు భారతీయ జనతా పార్టీ మద్దతు



చింతకాని మే 29 నిజం చెపుతాం చింతకానిలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వీవోఏ ల దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారం కోరుతూ వీవోఏ వర్కర్లు గత పది రోజుల నుండి చింతకాని ఎంపీడీవో ఆఫీస్ ఎదుట సమ్మె చేయడం జరుగుతుంది. వారి సమ్మెకు మద్దతుగా చింతకాని భారతీయ జనతా పార్టీ నాయకులు సమ్మెలో పాల్గొన్నారు. బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కొండా గోపి మాట్లాడుతూ వీవోఏ ల డిమాండ్స్ మేరకు ప్రభుత్వం వెంటనే స్పందించి, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దీర్ఘకాలికంగా ఉన్న వాళ్ళ సమస్యకు పరిష్కారం చేయాలని, వీవోఏ లకు కనీస జీతం 20వేల రూపాయలు ఇవ్వాలని, అర్హులైన వివో ఏలకు సీసీలుగా పదోన్నతి కల్పించాలని, సామాజిక ఆరోగ్య బీమా సౌకర్యం 20 లక్షలు వరకు కల్పించాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, జీవో నెంబర్ 58వ సవరణ చేసి వారికి న్యాయం చేయాలని వారు మాట్లాడారు. సరైన న్యాయం జరగకపోతే వీవోఏ ల తరుపున రాబోయే రోజులలో కలెక్టరేట్ ముట్టడి చేయడానికి భారతీయ జనతా పార్టీ తరపున మేము సిద్ధంగా సిద్ధంగా ఉన్నామని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోరిపల్లి శ్రీను,బుర్ర శ్రీను,ప్రధాన కార్యదర్శిలు గోద మంగయ్య, ఇమ్మడి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కొండా వెంకన్న, అంజన సిద్దార్థ,వేముల ఎల్లయ్య, పామర్తి శ్రీను తదితరులు,పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాని పరామర్శ ఆర్థిక సహాయం

### సర్పంచ్ కళ్ళు భాగ్య లక్ష్మి తిరపతి రెడ్డి...



మాడ్గుల మే 29( నిజం చెపుతాం):మండల పరిధిలోని ఆర్కపల్లి గ్రామానికి చెందిన పందుల రాములు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు.విషయం తెలుసుకున్న సర్పంచ్ కళ్ళు భాగ్యలక్ష్మి తిరుపతిరెడ్డి రాములు మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులు పరామర్శించారు. సర్పంచ్ కళ్ళు భాగ్యలక్ష్మి తిరుపతిరెడ్డి మృతుని కుటుంబానికి వ్యక్తిగతంగా 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. పరామర్శించిన వారిలో వార్డు సభ్యులు సీత శివ, అది మల్ల శివ, సుహాసిని, గ్రామస్తులు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గ కన్వీనర్‌గా మొహమ్మద్ ఫెరోజ్ నియామకం



శేర్లింగంపల్లి శుక్రవారం మే 29( నిజం చెపుతాం న్యూస్)తెలంగాణ స్టేట్ మైనార్టీ హక్కుల పోరాట సమితి బలోపేతానికి, మైనార్టీల సమస్యల పరిష్కారానికి సంస్థ చేస్తున్న కృషిలో భాగంగా కీలక నిర్ణయం తీసుకుంది. సంస్థ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ వాహాబ్ ఆదేశాల మేరకు, శేరిలింగంపల్లి నియోజకవర్గ కన్వీనర్‌గా మొహమ్మద్ ఫెరోజ్ ని నియమిస్తూ రాష్ట్ర కార్యవర్గం ఉత్తర్వులు జారీ చేసింది.

ఈ నియామకం పట్ల స్థానిక మైనార్టీ నాయకులు,కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

నాయకుల అభినందనలు:

నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పలువురు నాయకులు సోషల్ మీడియా వేదికగా సందేశాలు పంపారు:

మొహమ్మద్ ఫెరోజ్ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మైనార్టీ హక్కుల సాధన కోసం నిరంతరం శ్రమిస్తారు. ఈ బాధ్యతను ఆయన సమర్థవంతంగా నిర్వహించి, సంస్థను మరింత బలోపేతం చేస్తారని మేము నమ్ముతున్నాము. అభినందనలు!" సమాజంలో వెనుకబడిన వర్గాల హక్కుల కోసం పోరాడుతున్న మీ ప్రయాణంలో ఈ నియామకం ఒక మైలురాయి. మీ నాయకత్వంలో నియోజకవర్గంలో ఎన్నో సమస్యలు పరిష్కారం కావాలని ఆకాంక్షిస్తున్నాను.

మొహమ్మద్ ఫెరోజ్ గారికి అభినందనలు! మైనార్టీల గొంతుకగా నిలిచి, వారి హక్కుల కోసం అహర్నిశలు పనిచేయాలని కోరుకుంటున్నాం.

మొహమ్మద్ ఫెరోజ్ ఈ పదవిని స్వీకరిస్తూ తనకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ వాహాబ్ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు తనపై నమ్మకంతో ఇచ్చిన ఈ బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తానని, నియోజకవర్గంలోని ప్రతి మైనార్టీ కుటుంబానికి అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.

# కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తో అనిల్ కుమార్ యాదవ్



శేరిలింగంపల్లి, మే 29 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలోకి తీసుకువెళ్లేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయడానికి శ్రీకారం చుట్టారు. రానున్న పట్టణ ప్రాంతాల్లో స్థానిక ఎన్నికల్లో విజయం సాధించేందుకు కాంగ్రెస్ తన అమ్ములపొదిలో ఉన్న ఒక్క అస్త్రాన్ని సిద్ధం చేసుకుంటుంది. ఈ నేపథ్యంలో శేరిలింగంపల్లి లో తరతరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తూ, పార్టీకి అండగా నిలుస్తున్న మరబోయిన అనిల్ కుమార్ యాదవ్ ఈ రోజు లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ అనిల్ కుమార్ యాదవ్ తో స్థానికంగా ఉన్న అనేక విషయాలు తెలుసుకున్నాను. స్వర్గీయ మరబోయిన సత్యనారాయణ యాదవ్ పార్టీకి అందించిన సేవలను రాహుల్ గాంధీ కి వివరించారు. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు 2018 శేరిలింగంపల్లి లో జరిగిన బహిరంగ సభకు సంబంధించి విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు ఢిల్లీ పెద్దలు కూడా సూక్ష్మంగా గమనిస్తున్నారని చెప్పవచ్చు. ఈ మధ్యకాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పుడు రాహుల్ గాంధీ వరుసగా అనిల్ కుమార్ యాదవ్ కు కొంత ప్రాధాన్యత ఇస్తున్నారని సమాచారం. భారత భావి ప్రధాని రాహుల్ గాంధీ ని ప్రత్యేకంగా కలవడం, వారు నేరుగా తనతో పార్టీ క్షేత్రం స్థాయి విషయాలపై చర్చించడం చాలా సంతోషంగా ఉందని, తన పై మరింత భాధ్యతను పెంచిందని, భేటీకి సహకరించిన తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు అంటూ తన అధికారిక సామాజిక మాధ్యమాల్లో రాహుల్ గాంధీ ప్రసాద్ కుమార్ తో కలిసి తీసుకున్న ఫొటోను ప్రచురించారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



మాడ్గుల మే 29( నిజం చెపుతాం ): మండల పరిధిలోని కలకొండ గ్రామానికి చెందిన నాయిని శ్రీశైలం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు.విషయం మాజీ సర్పంచ్ పవన్ కుమార్ రెడ్డి ద్వారా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తెలుసుకొని మృతుని కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల ద్వారా 3వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు శుక్రవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో గోరంట్ల మహేష్, వార్డ్ మెంబర్ పల్లె నరేష్,కలకొండ ఆంజనేయులు,ఎండి జహంగీర్,చింతపల్లి బక్కయ్య, కలకొండ శ్రీను,కలకొండ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ఏందా గ్రామపంచాయతీ జీవ వైవిధ్య యజమాన్య కమిటీ ఏకగ్రీవ ఎన్నిక!




జన్నారం,మే 29,(నిజం చెపుతాం న్యూస్)మండలంలోని ఎందా గ్రామపంచాయతీ కార్యాలయంలో జీవ వైవిధ్య యజమాన్య కమిటీ ఎన్నిక ప్రక్రియ శుక్రవారం ప్రశాంత వాతావరణంలో ముగిసింది.కమిటీ సభ్యులందరినీ గ్రామస్థులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కమిటీ నూతన అధ్యక్షులుగా రాథోడ్ కిరణ్ కుమార్ (గ్రామ సర్పంచ్),కార్యదర్శి జాదవ్ విజయ,సభ్యులు రాథోడ్ ఉజ్వాల బాయ్,టి.బోటే అనుమల,టి.బోటే మోకింద రావు,గొట్టే చంద్రశేఖర్, రాథోడ్ మహేందర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

### పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత..

ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ,జీవ వైవిధ్య పరిరక్షణ అనేది కేవలం కమిటీదే కాదని,ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తుచేశారు.గ్రామ పరిసరాల్లోని అడవులు,వృక్ష,సంపద,ఔషధ మొక్కలు,పక్షులు మరియు జంతువులను సంరక్షించేందుకు నూతన కమిటీ ప్రత్యేక చర్యలు చేపట్టాలని వారు సూచించారు.గ్రామస్థుల్లో పర్యావరణంపై నిరంతరం అవగాహన కల్పిస్తూ,ప్రకృతి సంపదను భావితరాలకు పదిలంగా అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

### ప్రకృతి సంరక్షణకు కట్టుబడి ఉంటాం: నూతన కమిటీ

అనంతరం కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ..గ్రామాభివృద్ధితో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడటానికి తాము కట్టుబడి పనిచేస్తామని స్పష్టం చేశారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహారం,పరిశుభ్రత,మరియు చెట్ల సంరక్షణ వంటి కార్యక్రమాల్లో గ్రామ ప్రజలందరినీ భాగస్వాములను చేస్తూ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు.ఈ ఎన్నికల కార్యక్రమంలో పంచాయతీ ప్రతినిధులు,వార్డు సభ్యులు,మహిళా సంఘాల ప్రతినిధులు,గ్రామానికి చెందిన యువకులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రవి యాదవ్ కి ఘన జన్మదిన శుభాకాంక్షలు.



శేరిలింగంపల్లి, మే 29 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – ఈ రోజు శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు మరబోయిన రవి యాదవ్ జన్మదిన వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్నేహితులు, అభిమానులు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పార్టీ కార్యాలయానికి విచ్చేసి రవి యాదవ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పూలమాలలు వేసి ఘనంగా సత్కరించిన నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గచ్చిబౌలి గోపనపల్లి రోడ్ లో చెత్త కుప్పకు మంట..



శేరిలింగంపల్లి, మే 29 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శుక్రవారం ఉదయం.. ఊడ్చిన చెత్తకి మంట పెట్టడంతో పక్కనే ఉన్న కుంటలో ఎండిపోయిన గడ్డి, చెట్లు అంటుకొని భారీ ఎత్తున మంటలు పొగలు కమ్ముకున్నాయి. మంటలు అంటుకున్న విషయం తెలుసుకున్న మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి వారి మనుషుల సహాయంతో ఫైరింజన్ ను వెంటనే రప్పించారు.. సకాలంలో అధికారులు స్పందించడం వల్ల ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు.. బీజేపీ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, రమేష్ ముదిరాజ్ కూడా సంఘటన స్థలంలో ఉన్నారు. మంటలు ఎక్కువ దూరం వ్యాపించకుండా అగ్ని మాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించారు. మంటలు అదుపులోకి రావటంతో అధికారులు స్థానిక ప్రజలు అపార్ట్ మెంట్ వాసులు ఊపిరి పీల్చుకున్నారు.

# రాయికుంట - బక్కుగూడ రహదారి బ్రిడ్జి నిర్మాణానికి రూ.40 లక్షలు మంజూరు!!

●ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు సర్పంచ్ దినేష్ కుమార్ పవార్ కృతజ్ఞతలు

●దశాబ్దాల కలకు మోక్షం..

●హర్షం వ్యక్తం చేస్తున్న నాలుగు గ్రామాల ప్రజలు




జన్నారం,మే 29,(నిజం చెపుతాం న్యూస్)మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కొత్తపేట్ గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తపేట్,రాయికుంట,బక్కుగూడ,ఇస్లాంపూర్ గ్రామ ప్రజల దశాబ్దాల కల నెరవేరబోతోంది.ఈ గ్రామాల మధ్య ఉన్న ప్రధాన రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది.ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ తన ప్రత్యేక నిధుల నుండి బ్రిడ్జి నిర్మాణానికి ₹40,00,000/- (నలభై లక్షల రూపాయలు) మంజూరు చేశారు.నిధులు మంజూరు కావడం పట్ల కొత్తపేట్ గ్రామ సర్పంచ్ దినేష్ కుమార్ పవార్ హర్షం వ్యక్తం చేస్తూ,ఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### వర్షాకాలంలో నరకప్రాయం..

రాయికుంట,బక్కుగూడ గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న "నర్సిముల చెరువు అలుగు" వద్ద ప్రతి ఏటా వర్షాకాలంలో చెరువు నీరు ఉధృతంగా ప్రవహించడం వల్ల రోడ్డు పూర్తిగా కొట్టుకుపోయేది. దీనివల్ల నాలుగు గ్రామాల మధ్య రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయేది.పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు బడికి వెళ్లలేక చదువులు నష్టపోయేవారు.అత్యవసర సమయాల్లో 108 అంబులెన్స్ కూడా రాలేక రోగుల ప్రాణాలకే ప్రమాదం ఏర్పడేది.రైతులు తాము పండించిన పంట ఉత్పత్తులను మార్కెట్‌కు తరలించలేక తీవ్రంగా నష్టపోయేవారు.

త్వరలోనే పనులు ప్రారంభిస్తాం: సర్పంచ్ దినేష్ కుమార్ పవార్

"మా గ్రామ ప్రజల,రైతుల,విద్యార్థుల కష్టాలను గుర్తించి,అడగగనే రూ.40 లక్షల నిధులు మంజూరు చేసిన గౌరవ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కి మా గ్రామ ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు.ఈ నిధులతో త్వరలోనే శాశ్వత బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభిస్తాం.గ్రామ పంచాయతీ అభివృద్ధి,ప్రజల సంక్షేమమే మా ధ్యేయం అని అన్నారు.

### "ప్రజల్లో వెల్లివిరిసిన ఆనందం

తమ దశాబ్దాల సమస్య తీవ్రతను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన వెంటనే స్పందించి,నిధులు మంజూరు చేయడం పట్ల స్థానిక ప్రజలు,రైతులు,విద్యార్థులు అపరిమిత ఆనందం వ్యక్తం చేస్తున్నారు.నిధులు మంజూరైన నేపథ్యంలో,బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి,నాలుగు గ్రామాల ప్రజల కష్టాలను శాశ్వతంగా తీర్చడానికి సర్పంచ్ దినేష్ కుమార్ పవార్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

# జొన్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### కుభీర్‌లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



భైంసా, కుభీర్ మే 29: (నిజం చెపుతాం నిర్మల్ జిల్లా ప్రతినిధి): రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన జొన్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని, దళారులకు పంటను విక్రయించి నష్టపోవద్దని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. భైంసా పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్, చైతన్య మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో, అలాగే కుభీర్ మండల కేంద్రంలో కుభీర్ మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జొన్న కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు క్వింటాల్‌కు రూ.3,699 కనీస మద్దతు ధర అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని తెలిపారు. రైతులు మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలకే తమ పంటను తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు పారదర్శకంగా చెల్లింపులు జరుగుతాయని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మార్కెట్ కమిటీ సభ్యులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, నాయకులు పాల్గొన్నారు.అదేవిధంగా కుభీర్ మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ లబ్ధిదారులకు అందజేశారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 80 మంది లబ్ధిదారులకు ఈ సంక్షేమ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబాల ఆర్థిక భారం తగ్గించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నాయని వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు, వివిధ పార్టీల నాయకులు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# రైస్ మిల్లులపై కలెక్టర్ భవేశ్ మిశ్రా మెరుపు దాడులు



### ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహిస్తే ఉక్కుపాదం

### అధికారులకు మిల్లు నిర్వాహకులకు కలెక్టర్ క్లాస్ నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

### యుద్ధప్రాతిపదికన ధాన్యం అన్లోడింగ్ పూర్తి చేయాలని క్షేత్రస్థాయి ఆదేశాలు

ఖానాపూర్ కడెం: మే 29: నిజం చెపుతాం న్యూస్: (నిర్మల్ జిల్లా ప్రతినిధి)జిల్లాలో ధాన్యం అన్లోడింగ్, కొనుగోలు ప్రక్రియను అత్యంత వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. ఖానాపూర్, కడెం మండలాల్లోని పలు రైస్ మిల్లులను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి క్షేత్రస్థాయిలో అందుతున్న సేవలపై తీవ్ర సమీక్ష నిర్వహించారు.

ఖానాపూర్ మండలం సత్తనపల్లి గ్రామంలోని ఏఆర్ఎస్ రైస్ మిల్లుతో పాటు కడెం మండలంలోని లక్ష్మీ అన్నపూర్ణ రైస్ మిల్లు, నవాబ్‌పేట్, పెద్దబెల్లాల్, నచ్చన్ ఎల్లాపూర్ గ్రామాల్లోని పలు రైస్ మిల్లులను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. మిల్లుల్లో జరుగుతున్న ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. మిల్లుల నిల్వ సామర్థ్యం, ఇప్పటివరకు అన్లోడ్ చేసిన ధాన్యం వివరాలు, అందుబాటులో ఉన్న ఖాళీ స్థలం, రోజువారీ సగటు అన్లోడింగ్ సామర్థ్యం తదితర అంశాలపై అధికారులను, మిల్లు నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. మిల్లులకు సంబంధించిన పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ధాన్యం కొనుగోళ్లలో జాప్యం జరిగితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్లోడింగ్ ప్రక్రియలో ఆలస్యం జరగకుండా అవసరమైన మేరకు ఎక్కువమంది హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని మిల్లు నిర్వాహకులకు సూచించారు. స్థానిక అధికారులు రైస్ మిల్లుల వద్ద అన్లోడింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ లారీలు త్వరగా ఖాళీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు వేచి ఉండే పరిస్థితి తలెత్తకుండా సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని స్పష్టం చేశారు. విధుల్లో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు ఉంటాయని కచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు.

మిల్లుల తనిఖీ అనంతరం కడెం మండల తహసిల్దార్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై కలెక్టర్ ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వివరాలు, ఇప్పటివరకు సేకరించిన ధాన్యం, ఇంకా కొనుగోలు చేయాల్సిన ధాన్యం పరిమాణంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ముగింపు దశకు చేరుకున్న నేపథ్యంలో మిగిలిన ప్రక్రియను కూడా యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ తనిఖీలు, సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, పౌరసరఫరాల శాఖ అధికారులు రాజేందర్, సుధాకర్, తహశీల్దార్లు సుజాత, మొయినుద్దీన్, ఎంపీడీవోలు రాధ, అరుణ, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. త

# ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోర వైఫల్యం!!

### ●బీఆర్ఎస్ యువజన నాయకుడు బందెల ప్రేమ్ సాగర్ ధ్వజం

జన్నారం,మే 29,(నిజం చెపుతాం న్యూస్)రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరి వల్ల ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగక అన్నదాతలు రోడ్డున పడ్డారని బీఆర్ఎస్ యువజన నాయకుడు బందెల ప్రేమ్ సాగర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.మంచిర్యాల జిల్లా జన్నారం మండలం పొనకల్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని బీఆర్ఎస్ యువజన నాయకుల బృందం శనివారం సందర్శించింది.ఈ సందర్భంగా వారు కొనుగోలు కేంద్రంలో పేరుకుపోయిన ధాన్యం కుప్పలను పరిశీలించి,రైతుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు.

### రైతన్నల గుండె తరిగిపోతోంది

అనంతరం బందెల ప్రేమ్ సాగర్ మాట్లాడుతూ.."ఇలాంటి దుస్థితి ఏ రైతుకూ రాకూడదు.కష్టపడి పండించిన పంట కళ్లముందే వర్షానికి కొట్టుకుపోతుంటే అన్నదాతల గుండెలు తరిగిపోతున్నాయి.ధాన్యం తెచ్చి నెలన్నర దాటుతున్నా రకరకాల కొర్రీలు పెడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోంది" అని మండిపడ్డారు.ధాన్యం కొనుగోళ్లలో జాప్యం,గూన సంచుల కొరత,రవాణా ఇబ్బందుల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఒకవైపు విపరీతమైన ఎండలు,మరోవైపు అకాల వర్షాలతో కల్లాల్లో,కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీరని గోస పడుతున్నారని,అయినా ఈ రైతుద్రోహి



ప్రభుత్వానికి చలనం లేదని ధ్వజమెత్తారు.

### రాష్ట్రవ్యాప్తంగా రైతుల నిరసనలు

ఎక్కడి ధాన్యం కుప్పలు అక్కడే వానలకు తడిసి ముద్దవుతున్నా అధికారులు,పాలకులు పట్టించుకోవడం లేదని ప్రేమ్ సాగర్ విమర్శించారు.ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా రైతులు ధాన్యం బస్తాలకు నిప్పు పెట్టి రోడ్లపై ఆందోళనలు చేస్తున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా నిద్ర మత్తు వీడి,తక్షణమే ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని,సేకరించిన ధాన్యాన్ని వెంటనే గోదాములకు తరలించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన నాయకులు దుమ్మల్ల ఎల్లయ్య,ఐలవేణి రవి, కొండూకూరి ప్రశాంత్,కొండపల్లి మహేష్ వీరితో పాటు స్థానిక రైతులు,బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్ రావు పాటిల్

భైంసా మే 29:( నిజం చెపుతాం న్యూస్ నిర్మల్ జిల్లా ప్రతినిధి) భైంసా పట్టణానికి చెందిన ముత్యంవార్ రాజు నూతన గృహ ప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గృహ యజమాని రాజు ఆహ్వానం మేరకు మోహన్ రావు పాటిల్ ప్రజా ట్రస్ట్ చైర్మన్, బీజేపీ నాయకులు భోస్లే మోహన్ రావు పాటిల్ ముఖ్య అతిథిగా విచ్చేశారు.

ఈ సందర్భంగా నూతన గృహంలోకి అడుగుపెట్టిన రాజుకు మోహన్ రావు పాటిల్ శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన గృహంలో కుటుంబ సభ్యులు అందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మోహన్ రావు పాటిల్‌తో పాటు ముధోల్ మాజీ



ఎంపీపీ సుభాష్ పాటిల్, డిగ్రీ కాలేజీ డెవలప్మెంట్ జనరల్ సెక్రటరీ మనోజ్ పాపిన్వార్ తదితరులు పాల్గొన్నారు.

# కుమారి జొన్నల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్



ఇచ్చోడా, (నేరడిగొండ) మే 29 2026 (నిజం చెపుతాం)కుమారి సొసైటీకి డంపింగ్ కొరకు సాత్ నంబర్ (విజయలక్ష్మి) జిన్నింగ్ కేటాయించిన ఎమ్మెల్యే,రైతులకు అండగా ఉంటాం,నెరడిగొండ మండలంలోని కుమారి కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సందర్శించారు. పంటల వద్ద పడిగాపులు కాస్తున్న రైతులను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పలకరించారు. ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ స్వతహాగా రైతుల పంటలను డంపింగ్ కొరకు సాత్ నంబర్ లో గల విజయలక్ష్మి జిన్నింగ్ యజమాని తో మాట్లాడి జిన్నింగును కేటాయించారు. ఎవరు ఆధర్యపడొద్దని బీఆర్ఎస్ పార్టీ తరపున అన్ని రకాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. వీరి వెంట అడిషనల్ కలెక్టర్ చిత్రు, మండల కన్వీనర్ శివారెడ్డి, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, రవీందర్ రెడ్డి, ప్రతాప్, సుజీల్, స్వామి, శ్రీధర్ రెడ్డి, రాజేందర్ తదితరులు ఉన్నారు.



# అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన సర్పంచ్,ఉప సర్పంచ్!!





జన్నారం,మే 29,(నిజం చెపుతాం న్యూస్) వలస కూలీగా వచ్చి,ఎండదెబ్బకు గురై మరణించిన ఒక అనాథ వ్యక్తికి కడం పెద్దూర్ గ్రామ ప్రజాప్రతినిధులు,సామాజిక కార్యకర్తలు హిందూ సాంప్రదాయాల ప్రకారం అంత్యక్రియలు నిర్వహించి మరోసారి తమ మానవత్వాన్ని చాటుకున్నారు.

### ఘటన వివరాల్లోకి వెళ్తే..

మహారాష్ట్రకు చెందిన జవిలాల్ అనే వ్యక్తి బతుకుదెరువు కోసం కడం మండల కేంద్రానికి కూలి పని నిమిత్తం వచ్చాడు.అయితే,ఆదివారం రోజున తీవ్రమైన ఎండదెబ్బ తగలడంతో ఆయన దురదృష్టవశాత్తు మరణించారు.ఈ విషయం తెలియగానే కడం పెద్దూర్ గ్రామ సర్పంచ్ కొండా విజయ్ కుమార్,ఉప సర్పంచ్ పిట్టల రాజన్న వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.

### పోలీసుల చొరవ--బంధువుల కోసం ఆరా

సర్పంచ్ విజయ్ కుమార్ వెంటనే కడం ఎస్సై సాయి కిరణ్ కి సమాచారం అందించారు.ఎస్సై వెంటనే సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు.మృతుడి బంధువుల ఆచూకీ కనుగొనడం కోసం మృతదేహాన్ని ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని ఫ్రీజర్‌లో భద్రపరిచారు.ఎంత ప్రయత్నించినప్పటికీ బంధువుల ఆచూకీ లభించకపోవడంతో,బుధవారం పోస్టుమార్టం పూర్తి చేశారు.

### సాంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు

ఆచూకీ లేని ఆ మృతదేహానికి తామే దహన సంస్కారాలు నిర్వహించాలని సర్పంచ్,ఉప సర్పంచ్ మరియు స్థానిక నాయకులు నిర్ణయించారు.బుధవారం సాయంత్రం కడం గ్రామంలో స్థానిక సాంప్రదాయాల ప్రకారం సర్పంచ్ కొండా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో అంత్యక్రియలను నిర్వహించారు.

### ఆదర్శంగా నిలిచిన సేవాభావం

"మనిషికి మనిషిగా అండగా నిలవడం కన్నా గొప్ప సేవ మరొకటి లేదు" అని నిరూపిస్తూ..ఈ క్లిష్ట సమయంలో అనాథ శవానికి అన్ని ఏర్పాట్లు చేసి సంస్కారాలు నిర్వహించిన సర్పంచ్ కొండా విజయ్ కుమార్ సేవాభావంపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు ఉపసర్పంచ్ పిట్టల రాజన్న,సామాజిక సేవకర్త ముబారక్ బీన్ మొహమ్మద్ చింతకుంట రాము,కిట్టు,ఎండి హసీబ్,సయ్యద్ మోసిన్,గోవింద్ కష్టకాలంలో స్పందించి,బాధ్యతాయుతంగా వ్యవహరించిన వీరందరి మానవత్వాన్ని,సేవా దృక్పథాన్ని కడం మండల ప్రజలు మరియు గ్రామస్థులు ముక్తకంఠంతో అభినందిస్తున్నారు.

# లక్ష్మీపూర్‌లో ఘనంగా టీఆర్ఎస్ జెండా పండుగ

ఇచ్చోడా, (తలమడుగు) మే 29 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావుకు గ్రామస్తుల ఘన స్వాగతం,కార్యకర్తల్లో ఉత్సాహం నింపిన పార్టీ వేడుకలు,తలమడుగు మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో టీఆర్ఎస్ పార్టీ జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామానికి చేరుకున్న ఆయనకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకగా, పార్టీ కార్యకర్తలు ఘనంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి నాయకులు, కార్యకర్తలు పార్టీ విజయ గాథలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు గతంలో గ్రామానికి చేసిన అభివృద్ధిని గుర్తు చేసుకున్నారు, ఇందిరమ్మ ఇండ్లు కట్టి కట్టనట్టు సగం ఆగిపోయి ఉన్నాయి చాలా బిల్లులు కూడా ఆగిపోయిా ఉన్నాయి అన్ని సమస్యలకు కృషి చేస్తానని తెలిపారు. తాగునీటి సమస్య పరిష్కారానికి అధికారులతో మాట్లాడతానని వెల్లడించారు. టీఆర్ఎస్ పార్టీ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసే పార్టీ అని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజల సమస్యల పరిష్కారానికి




కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ ఆవిర్భావం నుంచి కార్యకర్తల త్యాగాలు, కష్టాల వల్లే టీఆర్ఎస్ ప్రజల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుందని అన్నారు. రానున్న రోజుల్లో పార్టీ మరింత బలంగా ముందుకు సాగేందుకు ప్రతి కార్యకర్త కట్టుబడి పనిచేయాలని సూచించారు. జెండా పండుగ సందర్భంగా గ్రామంలో ఉత్సాహభరిత జూవాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శివాజీ, మరియు గ్రామ పటేల్ శాస్త్రి, సూర్య ప్రకాష్, రాజు, సుదర్శన్, మహేందర్, గ్రామ ప్రజలు పెద్దలు స్థానిక నాయకులు, మహిళా కార్యకర్తలు, యువకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మచ్చపూర్ గ్రామంలో విద్యుత్ షాక్‌లతో ప్రజల భయాందోళనలు

ఇచ్చోడా, మే 29 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)గ్రామంలో ఎక్కడ ఏ వస్తువును ముట్టుకున్నా విద్యుత్ షాక్ వస్తుండటంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఈ సమస్యపై గ్రామ సర్పంచ్ ప్రతాప్ రాథోడ్ పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోలేదని మచ్చాపూర్ గ్రామ పంచాయతీ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఇళ్లలో, వీధి విద్యుత్ స్తంభాల



దగ్గర, అలాగే కొన్ని గృహోపకరణాలను తాకినా షాక్‌లు వస్తున్నాయని గ్రామ ప్రజలు చెబుతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు బయటకు రావడానికి కూడా భయపడుతున్న పరిస్థితి నెలకొంది. నిన్న టెకం లక్ష్మణ్ కి విద్యుత్ షాక్ వల్ల తీవ్ర గాయాలు అయ్యాయి...తక్షణమే విద్యుత్ శాఖ అధికారులు స్పందించి గ్రామంలో పూర్తి స్థాయి తనిఖీలు నిర్వహించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# బోథ్ మార్కెట్ కు లారీలు పంపిస్తా



### - ఆందోళన చెందకండి

ఇచ్చోడా, (బోథ్) మే 29 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)రైతులకు కనీస సౌకర్యాలు కల్పించక ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది,బోథ్ మార్కెట్లో రైతులతో ఎమ్మెల్యే అనిల్ జాదవ్,

బోథ్ మార్కెట్ యార్డులో శుక్రవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అకస్మాత్తుగా సందర్శించారు. అకాల వర్షాల కారణంగా రైతులు పడుతున్న ఇబ్బందులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ రైతుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బోథ్ మార్కెట్ యార్డుకు తక్షణమే లారీలను పంపిస్తానని రైతులు ఓపికతో ధైర్యంగా ఉండాలన్నారు. ఎకరానికి 10 క్వింటాల్లే కొనుగోలు చేసి రైతులను ఓవైపు ఇబ్బంది పెడుతూ మళ్ళీ కోన్న పంటలను రావాణా చేయకుండా కేవలం కాట చేసి రైతులను ఎండనక వాననక పడిగాపులు కాసేలా ఇబ్బందులు పెడుతుందని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ పక్షాన రైతులకు పూర్తిగా మద్దతుగా ఉంటామని భరోసా కల్పించారు. వీరి వెంట ఎంపిడిఓ రమేష్, పిఏసీఎస్ అధికారులు, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు స్వామి, మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, సర్పంచులు రాజేందర్, రవీందర్, బాబులాల్, నాయకులు ఎలుక రాజు, నారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, పట్టణ అధ్యక్షులు అల్లకొండ ప్రశాంత్, విడిసి పోతన్న, రమణ గౌడ్, వార్డు మేంబర్ ప్రవీణ్, గంగమల్లు, రమణ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పై ఎమ్మార్పీఎస్ నల్ల జెండాలతో నిరసన






ఇచ్చోడా, మే 29 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)శుక్రవారం ఇచ్చోడ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చిన అనంతరం నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేస్తూ.. ఈ సందర్భంగా

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ మాట్లాడుతూ..

ఇటీవల జిల్లా వ్యాప్తంగా 23 మండలాలలో జరిగిన మండల అధ్యక్ష పదవుల నియామకాలలో ఒక్క మాదిగ నాయకుడికి కూడా అవకాశం కల్పించలేదు. అలాగే జిల్లా స్థాయిలో ఎస్సీ సెల్ చైర్మన్ సహా ఇతర నామినేటెడ్, పదవులలో కూడా మాదిగలకు చోటు ఇవ్వకుండా తీవ్రమైన అన్యాయం చేశారు.

దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న మాదిగలను కేవలం జెండాలు మోసే కార్యకర్తలుగానే గుర్తిస్తూ, రాజకీయంగా ఎదగకుండా అడుగడుగునా అవమానిస్తున్నారు. మాదిగ సమాజాన్ని రాజకీయంగా అణగదొక్కే కుట్రలు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కొనసాగుతున్నాయి.

ఈ అన్యాయాలపై నిరసనగా, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా జూన్ 1న ఆసిఫాబాద్ జిల్లాలో నిర్వహించనున్న సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలకు న్యాయం జరిగే విధంగా స్పందించాలని విజ్ఞప్తి చేస్తున్నాం,, లేనియెడల మాదిగల నుండి కాంగ్రెస్ పార్టీ రాజకీయ మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరిస్తున్నాం.. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దుబ్బాక సుభాష్ మాదిగ, గోటిముఖేల్ మధుకర్, సిరిసిల్ల భూమయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చిట్టి రవి, కాష్పాక విష్ణు, మచ్చ గంగయ్య, ఆరెపల్లి రవి, జుట్టు మల్లేష్, కొత్తూరు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.3

# మిషన్ భగీరథ ఎలక్ట్రిసియన్ , పంప్ ఆపరేటర్ల సమ్మెను విరమింపజేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ఇచ్చోడా, మే 29 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)మారుమూల గ్రామాల్లో ఆగిపోయిన మిషన్ భగీరథ నీటిని ప్రారంభించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్,బోథ్ నియోజకవర్గంలోని మిషన్ భగీరథ ఎలక్ట్రీషియన్లు , పంప్ ఆపరేటర్లు మారుమూల ప్రాంతాల్లో నీరు ఆపేసి సమ్మె చేయడంతో గ్రామాల్లో భగీరథ నీరు ఆగిపోవడంతో ప్రజలు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తక్షణమే శుక్రవారం రోజు నెరడిగొండ మండల కేంద్రంలో మిషన్ భగీరథ అధికారులతో సమావేశం నిర్వహించి వారి సమ్మెను విరమింపజేశారు. తక్షణమే నీరు విడుదల చేసేలా కృషి చేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఎస్ ఈ,




శ్రావణ్ కుమార్ , డి ఈ, రమాకాంత్, ఏ ఈ, దివాకర్, సూపర్వైజర్, నాగరాజు పాల్గొన్నారు.

# కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలో ఇద్దరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ల బదిలీ!!

జన్నారం,మే 29,(నిజం చెపుతాం న్యూస్)మంచిర్యాల జిల్లా కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలోని జన్నారం అటవీ డివిజన్‌లో ఇద్దరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ల బదిలీలు జరిగాయి.ఉన్నతాధికారులు నిర్వహించిన కౌన్సిలింగ్ ద్వారా ఇద్దరు అధికారులను బదిలీ చేస్తూ,వారి స్థానంలో కొత్తవారిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

తాళ్లపేట రేంజ్ ఆఫీసర్:-

తాళ్లపేట ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న వి.సుష్మారావు హైదరాబాద్‌లోని ఎంఐఎస్ కు బదిలీ అయ్యారు.ఆమె స్థానంలో ప్రస్తుతం హైదరాబాద్ ఫారెస్ట్ అకాడమీలో ఎఫ్ఆర్ఓగా పని చేస్తున్న ఖాదర్ అలీని తాళ్లపేట రేంజ్ ఆఫీసర్‌గా నియమించారు.





జన్నారం రేంజ్ ఆఫీసర్:-

జన్నారం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కె.లక్ష్మీనారాయణ కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌కు బదిలీ అయ్యారు.ఆయన స్థానంలో మెదక్ జిల్లా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్‌గా ఉన్న వికాస్ జన్నారం కొత్త ఎఫ్ఆర్ఓగా బాధ్యతలు చేపట్టనున్నారు.బదిలీ అయిన అధికారులందరూ వచ్చే నెల 10వ తేదీ లోపు ప్రస్తుత విధులనుంచి రిలీవ్ అయి,కొత్త స్థానాల్లో జాయిన్ కావాలని ఉన్నతాధికారులు ఆదేశించారు.

# ఆర్థిక సహాయం అందించిన బి ఆర్ ఎస్ నాయకులు

హుజూర్నగర్ మండలం మే 29 నిజం చెపుతాం న్యూస్ బూరుగడ్డ మాచవరం గ్రామంలో అకాల మరణం చెందిన బీ ఆర్ ఎస్ నాయకులు నూకపంగు వెంకులు కుటుంబాన్ని పరామర్శించిన టిఆర్ఎస్ నాయకులు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి దిశ దినకర్మలొ భాగంగా వారి కుటుంబానికి బీ ఆర్ ఎస్ నాయకులు షేక్ ఆలీ 50 కేజీల బియ్యం బీ ఆర్ ఎస్ యువ నాయకులు కీర్తి వీరబాబు 50 కేజీల బియ్యం అందించడం జరిగినది వారి కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని వారు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు గువ్వల వీరయ్య ఆవుల వెంకటయ్య సురభి కుసెల్ కాసాని గోపాలం



సోమగాని వరప్రసాద్ వినోదు మధు లచ్చయ్య నాగేష్ బి ఆర్ ఎస్ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఈటూరులో ఎయిర్టెల్ టవర్ ప్రారంభం

**- గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ సేవలు మరింత మెరుగవుతాయి**

**- ఎమ్మెల్యే మందుల సామెల్**

నాగారం,మే 29.నిజం చెపుతాంనాగారం మండలం ఈటూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎయిర్టెల్ మొబైల్ టవర్‌ను తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ శుక్రవారం ప్రారంభించారు.గ్రామ ప్రజలు, యువత, విద్యార్థులు ఎదుర్కొంటున్న నెట్‌వర్క్ సమస్యలకు ఈ టవర్ ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం విద్య, ఉద్యోగాలు, వ్యాపారాలు, ప్రభుత్వ సేవలు అన్నీ డిజిటల్ విధానంలో కొనసాగుతున్నాయని, గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన మొబైల్ మరియు ఇంటర్నెట్ సేవలు అత్యంత అవసరమన్నారు. ఈటూరు గ్రామ ప్రజలకు ఇప్పటి వరకు ఉన్న నెట్‌వర్క్ ఇబ్బందులు తొలగి, వేగవంతమైన కమ్యూనికేషన్ సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో సాంకేతిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి గ్రామాన్ని డిజిటల్‌గా బలోపేతం చేయడమే లక్ష్యమన్నారు. విద్యార్థులు ఆన్‌లైన్ విద్యను సులభంగా పొందేందుకు, రైతులు వ్యవసాయ సమాచారాన్ని త్వరగా తెలుసుకునేందుకు ఈ టవర్ ఉ



పయోగపడుతుందని చెప్పారు.గ్రామఅభివృద్ధికి అవసరమైనమౌలికసదుపాయాలను దశలవారీగా కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ వంగూరి దామోదర్, ఉప సర్పంచ్ నంగులూరి మంజుల ప్రకాష్, ఎంపీడీవో, కార్యదర్శి భవాని, వాడు మెంబర్స్, కాంగ్రెస్ నాయకులు వెంకట బిక్షం, భయ్యం వెంకన్న , సోమిరెడ్డి, పరశురాములు, కసిరెడ్డి రామిరెడ్డి, లక్ష్మీకాంత్, గ్రామ కాంగ్రెస్ నాయకులు,పార్టీ నాయకులు,, యువకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రోటిగూడ గల్ఫ్ కార్మికుల మానవత్వం!నిరుపేద కుటుంబానికి 32,500 ఆర్థిక సాయం!!

జన్నారం,మే 29,(నిజం చెపుతాం న్యూస్)ఆపదలో ఉన్న ఓ నిరుపేద కుటుంబానికి తామున్నామంటూ గల్ఫ్ కార్మికులు ముందుకొచ్చి తమ మానవత్వాన్ని చాటుకున్నారు.మంచిర్యాల జిల్లా జన్నారం మండల పరిధిలోని రోటిగూడ గ్రామానికి చెందిన ఒడ్డేటి మల్లేష్ అనే వ్యక్తి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు.ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడింది.మల్లేష్‌కు నలుగురు ఆడపిల్లలు కాగా,వారికి పెళ్లిళ్లు చేయడంతో కుటుంబ ఆర్థిక పరిస్థితి పూర్తిగా దిగజారిపోయింది.ఈ విషయాన్ని గమనించిన రోటిగూడ గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికుడు ఉప్పు సురేష్..అక్కడి గల్ఫ్ కార్మికులందరి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన గల్ఫ్ కార్మికులు మల్లేష్ కుటుంబ పరిస్థితిని తెలుసుకుని చలించిపోయిన గల్ఫ్ కార్మికులు తలా ఒక చేయి వేసి రూ. 32,500 విరాళంగా జమ చేశారు.అయితే,ఈ లోపే మల్లేష్ అనారోగ్యంతో మరణించడం అందరినీ కలచివేసింది.దీంతో గల్ఫ్ కార్మికులు తాము పోగు చేసిన రూ. 32,500 నగదును మల్లేష్ భార్యకు అందజేసి,ఆ కుటుంబానికి అండగా నిలిచారు."ఒడ్డేటి మల్లేష్ కుటుంబానికి సహాయం



చేయడం మా సామాజిక బాధ్యతలో భాగం.భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాం."అని రోటిగూడ గల్ఫ్ కార్మికులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రోటిగూడ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి వ్యవస్థాపకుడు సేపూరి గోపాల్,అధ్యక్షుడు ఉప్పు తిరుపతి,ఉపాధ్యక్షుడు పులిశెట్టి లవన్ కుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ పాలాజీ శ్రీనివాస్,అకౌంటెంట్ ఉప్పు మల్లేశం,ప్రచార కార్యదర్శి ఒడ్డేటి రమేష్,సలహాదారులు ఉప్పు కిరణ్,ఉప్పు నరేష్,పులిశెట్టి భగత్ తదితరులు పాల్గొన్నారు.ఆర్థిక సాయం అందించి ఆదుకున్న గల్ఫ్ కార్మికులకు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్ఐ నరేష్ ను ఘనంగా సన్మానించిన బీ ఆర్ ఎస్ నాయకులు

హుజూర్ నగర్ మే 29 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్ కు నూతనంగా వచ్చిన సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ చలిగంటి నరేష్ ను హుజూర్ నగర్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ నాయకులు పూలమాలలు వేసి షాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసినారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్థానికంగా శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలకు అందుబాటులో ఉంటూ మేరిగైన సేవలు అందించాలని కోరినారు నూతన ఎస్సై నియామకముతో మండలంలో శాంతియుత వాతావరణం నెలకొంటుందని వారు ఆశాభావం వ్యక్తం చేసినారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొప్పులు సైదిరెడ్డి సీతారాంపురం సర్పంచ్ అద్దంకి సైదేశ్వర రావు మండల కార్యదర్శి షేక్ నబీ కక్కలగూడెం మాజీ సర్పంచ్ ధనమ్మ ధనుమూర్తి బూరుగడ్డ నాయకులు షేక్ అలీ గువ్వల వీరయ్య శ్రీనివాసపురం మాజీ సర్పంచ్ రమ్య నాగరాజు వేపల



సింగారం మాజీ సర్పంచ్ పల్లె నాగిరెడ్డి మాజీ ఎంపిటీసీ రెక్కల శంబి రెడ్డి భాస్కర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి వెంకటేశ్వర్లు బ్రహ్మారెడ్డి పెద్ద కోటిరెడ్డి మాజీ సర్పంచ్ చీకూరు రాజు హుస్సేన్ వంశి మరియు మండల శాఖ కార్యదర్శులు గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు మాజీ వార్డు నెంబర్స్ నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# హరిచంద్ర తండాకు జీవజలం

**- 30 ఏళ్లుగా నీటి కోసం అల్లాడిన గిరిజనవాసుల కష్టాలకు ముగింపు**

**- సర్పంచ్ అంబటి శ్రీనివాస్ చొరవతో తాగునీటి సౌకర్యం ...తండా ప్రజల్లో ఆనందం**

నాగారం, మే 29.నిజం చెపుతాంఎండలు మండుతున్నా... బిందెడు నీటి కోసం కిలోమీటర్ల దూరం నడవాల్సిన పరిస్థితి... చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతి రోజు తాగునీటి కోసం పడిన ఇబ్బందులు... ఇవన్నీ మామిడిపల్లి గ్రామ పరిధిలోని హరిచంద్ర తండా గిరిజనవాసుల జీవితంలో గత 30 ఏళ్లుగా కనిపించిన చేదు వాస్తవాలు. అయితే ఇప్పుడు ఆ తండాలో ఆశాకిరణం వెలిగింది. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న తాగునీటి సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది.హరిచంద్ర తండాలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలు ఎన్నో సంవత్సరాలుగా తీవ్ర నీటి కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. వేసవి కాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారేది.తాగునీటి కోసం మహిళలు, యువకులు గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చేది. ఈ సమస్యను గ్రామ ప్రజలు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సరైన పరిష్కారం దొరకలేదు.ఇలాంటి సమయంలో సర్పంచ్ ఎన్నికల సందర్భంగా తండా ప్రజలు తమ సమస్యను మామిడిపల్లి గ్రామ సర్పంచ్ అంబటి శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకొని తాగునీటి సౌకర్యం కల్పించే చర్యలు చేపట్టారు.అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యను ప్రాధాన్యతగా తీసుకొని



పరిష్కారం చూపించారు.ప్రస్తుతం హరిచంద్ర తండాలో తాగునీటి సదుపాయం అందుబాటులోకి రావడంతో గిరిజనవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇన్నేళ్ల తర్వాత మా తండాలో నీటి సమస్య తీరింది. ఇక మా పిల్లలు నీటి కోసం ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదు అంటూ గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుండెబోయిన సతీష్ ,, రెండవ వార్డు సభ్యుడు పేరాల ఈశ్వర్ , 9వ వార్డు సభ్యుడు లకావత్ సుమన్ ,, 10వ వార్డు సభ్యురాలు బానోతు లలిత పాల్గొన్నారు.అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు పడిశాల సురేష్ , భాస్కర్ , లకావత్ వెంకన్న, బోర శ్రావణ్ కుమార్, దేవేందర్, నరసింహ, దేవన్న, శ్రీను తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

- ప్రజల సమస్యల పరిష్కారమే మా లక్ష్యం ...సర్పంచ్ అంబటి శ్రీనివాస్

ఈ సందర్భంగా సర్పంచ్ అంబటి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి వాడ, ప్రతి తండాకు మౌలిక సదుపాయాలు కల్పించడం తమ బాధ్యత అని అన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం

**స్పందించని విద్యుత్ అధికారులు-**

**తీగల కి అడ్డు పేరుతో పచ్చని చెట్లు నరికివేత.**

కోదాడ, మే 29 ( నిజం చెపుతాం)విద్యుత్ లైన్ల నిర్వహణ పేరుతో విద్యుత్ అధికారులు భారీగా చెట్లను నరికి వేస్తుండటంపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం కోదాడ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని నయా నగర్ 16 వార్డులో గల శ్రీ చైతన్య స్కూల్ నందు రెండు భారీ చెట్లను కరెంట్ తీగలకు అడ్డు వస్తున్నాయని కొమ్మలు నరికి వేయకుండా విద్యుత్ తీగల కింద లేని చెట్లను కింద మొదలు నుంచి నరికి వేస్తుండటంపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేసి హరితహారం కార్యక్రమం ద్వారా పచ్చదనం పెంపొందించేందుకు పెద్ద ఎత్తున మొక్కలు నాటుతుండగా మరోవైపు ప్రభుత్వ శాఖలే చెట్లను విచక్షణ రహితంగా నరికి వేయడం. కాలనీలలో నివాస ప్రాంతాల్లో విద్యుత్ లైనుకు అడ్డుగా ఉన్నాయని పేరుతో చెట్ల కొమ్మలను మాత్రమే కాకుండా



పూర్తిగా చెట్లను నేలమట్టం చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా పెరిగిన చెట్లు క్షణాల్లో కూలిచివేయడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేసవికాలంలో ప్రజలకు నీడనిచ్చే చెట్టు లేకుండా పోతుండడంతో పాటు పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని అంటున్నారు. ప్రత్యేకించి ఇటీవల పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో చెట్ల ప్రాధాన్యత మరింత పెరిగిందని పర్యావరణ ప్రేమికులు చెబుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు మాత్రం ప్రజల భద్రత కోసమే ఈ చర్యలు చేపడుతున్నామని చెబుతున్నారు. విద్యుత్ అధికారులు అవసరమైన మేరకే కొమ్మలను తొలగించాల్సి ఉండగా కొన్ని ప్రాంతాల్లో పూర్తిగా చెట్లు నరికి వేయడం సరైంది కాదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. స్థానిక ప్రజల అభిప్రాయం. సాధారణ ప్రజలు చిన్న స్థాయిలో చెట్లు నరికిన వెంటనే అటవీ శాఖ అధికారులు వెంటనే నోటీసులు జారీ చేసి ఇబ్బందులకు గురిచేస్తారని, అలాంటిది ఇప్పుడు పదుల సంఖ్యలో చెట్లు నరికి వేస్తున్న అటు అటవీశాఖ అధికారులు అటువైపు చూడకపోవడంపై స్థానికుల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# పగిడరాయి గుట్ట శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

### భక్తుల సహకారంతో అన్నదానం

హుజూర్‌నగర్ మే 29 నిజం చెపుతాం న్యూస్హుజూర్‌నగర్ పట్టణంలోని స్వయంభూ శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో శుక్రవారం స్వామివారికి నిర్వహించే అభిషేకాలు అలంకరణ నిత్య పూజలలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. హైదరాబాద్ కు చెందిన భక్తులు డాక్టర్ సుధీప్ రెడ్డి, డాక్టర్ సౌజన్య దంపతులు, జగ్గయ్యపేటకు చెందిన జడ లక్ష్మణ్ వేంకటనరసమ్మ దంపతులు, బంటు వీరయ్య ముత్యాలమ్మ దంపతుల సహకారంతో భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు శాగంరెడ్డి కృష్ణారెడ్డి ప్రధానకార్యదర్శి పొనుగుపాటి



వెంకటేశ్వరరావు, కోశాధికారి గుర్రం చిన్న వెంకటరెడ్డి ఉపాధ్యక్షులు తోడేటి నర్సయ్య, వీరవల్లి కోటేశ్వరరావు, వెంకటరెడ్డి భక్తులు పాల్గొన్నారు

# శ్రీ విజయదుర్గాఅలయంలో అమ్మవారికిప్రత్యేక పూజా కార్యక్రమాలు.

### శుక్రవారం సందర్భంగా భక్తులు భారీగా వచ్చారు.





నేరేడుచర్ల. మే 29 నిజం చెపుతాం న్యూస్ :- నేరేడుచర్ల శ్రీవిజయదుర్గ ఆలయంలో ది. 29.5.2026శుక్రవారం సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఆలయ పూజారి శ్రీనివాస్ చార్యులు.శుక్రవారం కావడంతో భక్తులు భారీగాశ్రీవిజయ దుర్గ ఆలయానికి వచ్చారు శ్రీ విజయదుర్గ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించటం జరిగింది ఈ కార్యక్రమంలో అమ్మవారి భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పట్టణంలో చలివేంద్రం దగ్గర మజ్జిగ పంపిణీ కార్యక్రమం.

### వాసవి వనిత క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో.

నేరేడుచర్ల, మే 29 నిజం చెపుతాం న్యూస్ :-నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో శుక్రవారం వాసవి క్లబ్ వనితా క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం వద్ద మజ్జిగ మంచినీరు, పెరుగన్నం పంపిణీ చేయడం జరిగినది దాతగా కీర్తిశేషులు పోలిశెట్టి సోమయ్య ధర్మపత్ని నాగమ్మ లక్ష్మమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు పోలిశెట్టి వెంకటేశ్వర్లు పివిటి ధర్మపత్ని రేణుక కుమారుడు వంశీ అజయ్ దాతలుగా ఉన్నారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు నీల రామ్మూర్తి వాసవి వనిత క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# మహిళా సమభావన సంఘాలకు కోటి రూపాయల శాంక్షన్ కాపీని అందజేసిన మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి.

నేరేడుచర్ల, మే 29 నిజం చెపుతాం న్యూస్ :-నేరేడుచర్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో 99 రోజుల కార్యాచరణ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో" లోన్ మేళా లో భాగంగా మున్సిపల్ చైర్మన్ కొణతం వెంకట రెడ్డి ఆధ్వర్యంలో ది: 29.05.2026 శుక్రవారం మొత్తం 8 మహిళా సమబావన సంఘాలకు,సంఘబంధం(గ్రూపుల సభ్యులకు సంఘాలకు బ్యాంక్ లింకేజి స్కీమ్ క్రిందరూ.1,00,00,000/- రూపాయలు ఒక కోటిమంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయటం జరిగినది మొత్తం కోటి రూపాయలు ఎస్టిమేట్ కాఫీని మున్సిపల్ చైర్మన్ వెంకటరెడ్డి మహిళా సమభావన సంఘాల లీడర్లకు అందజేశారుఈ



కార్యక్రమశీలో మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు గ్రామీణ బ్యాంకుమేనేజర్, మెప్మా సిబ్బంది, సంఘబంధం లీడర్లు మహిళా సమ భావన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి నిర్మూల లక్ష్యంగా నార్కోటి డాగ్ 'రోలెక్స్' తనిఖీలు.

### ఎస్. ఐ సైదిరెడ్డి.

నేరేడుచర్ల, మే 29 నిజం చెపుతాం న్యూస్ :-జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది ది. 29.5.2026 వారంనేరేడుచర్ల మండల కేంద్రంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు అని ఎస్సైసైదిరెడ్డి తెలిపారు. గాంజా లాంటి మాదకద్రవ్యాల నిర్మూలన గుర్తింపు లక్ష్యంగా నార్కోటిక్ డాగ్ రోలెక్స్ తో మండల కేంద్రంలో హోటల్స్, టీ దుకాణాలు, మెడికల్ దుకాణాలు, కూరగాయల దుకాణాలు, బహిరంగ ప్రదేశాలలో తనిఖీలు, సోదాలు నిర్వహించామని అన్నారు. ప్రస్తుత సమాజంలో గాంజాయి లాంటి మాదకద్రవ్యం మన యువతని సమాజాన్ని పట్టిపీడిస్తుందని దీనిని తరిమికొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉండాలని అన్నారు. దీనిలో భాగంగానే విస్తృత





తనిఖీలు నిర్వహించామని. డ్రగ్స్ కు సంబంధించిన సమాచారం పోలీసు వారికి ఇవ్వాలని సూచించారు. ఎవరైనా గంజాయి ఉపయోగించి ఉపయోగించేవారు ఉన్నాసరఫరా చేసేవారుఉన్నాఅలాంటివారిసమాచారంపోలీసులకుతెలియజేయాలని కోరారు ఎస్సై సైదిరెడ్డి పోలీస్ బృందం తనిఖీల్లో పాల్గొన్నారు.

# ఆర్యభట్ట స్కూల్ లో సిబిఎస్ఈ సిలబస్ లో అడ్మిషన్లు ప్రారంభం

మహబూబాబాద్ తొర్రూర్ మే 29(నిజం చెపుతాం)తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని ఆర్యభట్ట స్కూల్ లో మొట్టమొదటిసారిగా సీబీఎస్ఈ సిలబస్ లో అడ్మిషన్లను స్వీకరిస్తున్నట్లు స్కూల్ కరస్పాండెంట్ నేలకుర్తి మధుకర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ క్రమశిక్షణ పట్టుదలతో కూడిన విద్యను అందిస్తున్న ,అతిపెద్ద స్కూలుగా గుర్తింపు పొందిన ఆర్యభట్ట స్కూలుకు సెంట్రల్ సిలబస్ (సీబీఎస్ఈ) అనుమతి లభించిందనీ తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుంచే (సిబిఎస్ ఈ) సెంట్రల్ సిలబస్ తో కూడిన విద్యను అందిస్తున్నామని, ఎల్ కే జీ నుంచి పదో వ తరగతి వరకు అడ్మిషన్లను తీసుకుంటున్నట్లు చెప్పారు. అంతేకాకుండా హాస్టల్ అడ్మిషన్లు పొందే విద్యార్థులకు ప్రత్యేక



మేనేజ్మెంట్ ఉంటుందని , పాఠశాలకు, హాస్టల్ కు ఎలాంటి సంబంధం ఉండదని ,కావున హాస్టల్ విద్యార్థుల తల్లిదండ్రులు హాస్టల్ మేనేజ్మెంట్ వారిని సంప్రదించి అడ్మిషన్లు పొందాలని కోరారు.

# నేరేడుచర్లలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలి




### సిపిఐ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి

నేరేడుచర్ల, మే 29 నిజం చెపుతాం న్యూస్ :-నేరేడుచర్ల లో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేసి నేరేడుచర్ల గరిడేపల్లి పాలకవీడు మండల ప్రజలకు అందుబాటులో ఉంచాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ని కోరారుశుక్రవారం నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ లోపార్టీముఖ్యులతోకలిసిఆయనమాట్లాడుతూనియోజకవర్గంలోని ఏడు మండలాలకు కలిపి ఒకే ఒక ఫైర్ స్టేషన్ ఉండటం వల్ల ప్రజలకు అవసరానికి ఉపయోగపడటం లేదని అందువల్ల హుజూర్నగర్ ప్రాంతానికి ఒకటి నేరేడుచర్ల ప్రాంతానికి ఫైర్ స్టేషన్ ఆవశ్యకత ఎంతైనావున్నదినేరేడుచర్ల గరిడేపల్లి పాలకీడు మండలాలకు ఒక షీ టీంలు ఏర్పాటు చేయాలని తద్వారా విద్యార్థినులకు మహిళలకు ఎంతో రక్షణగా ఉంటుందనినేరేడుచర్లలో పోలీస్ సర్కిల్ కార్యాలయం ఏర్పాటు చేయాలని హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో డి.ఎస్.పి కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని అభివృద్ధిలో రాష్ట్రంలోనే ముందంజలో ఉంచేందుకు మంత్రి ఉత్తమ్ చేస్తున్న ప్రయత్నాలకు అభినందనలు తెలియజేస్తూనే ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న డిఎస్పీ కార్యాలయం ఏర్పాటు పోలీస్ సర్కిల్ కార్యాలయం ఏర్పాటు షీ టీం, ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని అలాగే నేరేడుచర్ల కేంద్రంగా మినీ బస్సు డిపో ఏర్పాటు చేయాలని పాలకవీడు మండలంలోని మహంకాళి గూడెం వద్ద కృష్ణానదిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని తద్వారా ఈ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని ముఖ్యంగా డీ లిమిటేషన్ లో భాగంగా నేరేడుచర్లను అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని సూచించారు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులుచిలక రాజు శ్రీను రైతు సంఘం మండల కార్యదర్శి కటికోల వెంకన్న ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ ఉన్నారు

## అగ్నిప్రమాద వేళ హీరోగా నిలిచిన రవి..

# సమయస్ఫూర్తితో భారీ నష్టం అడ్డుకున్న సిబ్బంది!



మహబూబాబాద్ బ్యూరో మే 29 (నిజం న్యూస్): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం తండ ధర్మారం గ్రామపంచాయతీ పరిధిలో గురువారం చోటుచేసుకున్న భయంకర అగ్నిప్రమాదం స్థానికంగా కలకలం రేపింది. ప్రమాదం సంభవించగానే గ్రామస్థులు వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించినప్పటికీ, వారు సకాలంలో ఘటనాస్థలికి చేరుకోలేకపోయినట్లు సమాచారం. ఈ అత్యవసర సమయంలో గ్రామపంచాయతీ సిబ్బంది భానోత్ రవి అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించి పరిస్థితిని అదుపులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. గ్రామపంచాయతీకి చెందిన వాటర్ ట్యాంకర్‌ను వినియోగించి మంటలు మరింత వ్యాపించకుండా అడ్డుకోవడంతో పాటు, భారీ ఆస్తి నష్టం జరగకుండా కాపాడేందుకు నిరంతరం శ్రమించారు. స్థానికుల కథనం ప్రకారం, రవి సకాలంలో స్పందించకపోయి ఉంటే భారీ ఆస్తి నష్టం జరిగి ఉండేదని ప్రజలు అంటున్నారు. ఒకవైపు ఐకెపి సెంటర్, మరోవైపు సమీపంలోని కోళ్ల ఫారం వరకు మంటలు వ్యాపించే ప్రమాదకర పరిస్థితి నెలకొన్నప్పటికీ, రవి చాకచక్యంగా స్పందించి మంటలను అదుపులోకి తీసుకురావడంతో పెద్ద ప్రమాదం తప్పిందని గ్రామస్థులు చెబుతున్నారు. రవి చూపిన సమయస్ఫూర్తి, సేవాభావం వల్ల ప్రమాద తీవ్రత తగ్గిందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. "సమయానికి రవి స్పందించకపోయి ఉంటే పరిస్థితి మరింత విషమించేది" అని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. విధి నిర్వహణకు మించి సేవా దృక్పథంతో ముందుకొచ్చిన భానోత్ రవి పనితీరుపై గ్రామపంచాయతీ ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. నిన్నటి ఘటనలో ఆయన చేసిన సాహసోపేత చర్య ప్రతి గ్రామపంచాయతీ సిబ్బందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పలువురు కొనియాడుతున్నారు.

# ఉరేసుకుని యువకుడి సూసైడ్

నవాబ్ పేట మే 29, (నిజం చెపుతాం)నవాబుపేట మండలంలోని దరిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మొరంబావి గ్రామంలో ఉరేసుకుని ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన గురువారం రాత్రి జరిగింది. గ్రామస్థుల వివరాలు.. గ్రామానికి



చెందిన నరేష్ (30) ఫరుక్ నగర్ మండలంలోని ఎలికట్ట క్రషర్ మిషన్ ఆపరేటర్గా పనిచేస్తున్నాడు. ఏమైందో కారణం తెలియదు కానీ.. గురువారం రాత్రి స్వగ్రామానికి చేరుకుని తన పొలంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కేసు నమోదయింది.

# రాష్ట్ర ఆర్య వైశ్య మహాసబ ఉపాధ్యక్షులు గా గౌరీశంకర్

### నియామక పత్రం అందజేసిన అధ్యక్షులు లక్ష్మి నారాయణ.

మహబూబాబాద్ తొర్రూరు మే 29 (నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులుగా మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణానికి చెందిన ప్రొద్దుటూరీ .గౌరీ శంకర్ ను రాష్ట్ర అధ్యక్షులు,అమరవాది.లక్ష్మీనారాయణ , హైదరాబాద్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేసినారు.



అమరవాది లక్ష్మీనారాయణ కు చేదోడు వాదోడుగా అతను చేసే కార్యక్రమాలలో ముందుండి ఉమ్మడి వరంగల్ జిల్లాలో తనకంటూ ప్రత్యేకతను చాటుకుని ఆర్యవైశ్య సంఘంలో వాసవి క్లబ్ సేవా కార్యక్రమాలలో ముందుండి పాల్గొనే వ్యక్తి ప్రొద్దుటూరి. గౌరీ శంకర్. గౌరీ శంకర్ గతంలోరాష్ట్రఉపాధ్యక్షులుగా ఈసారి రెండవసారిగా నియామక పత్రం అందుకోవడం ఆర్యవైశ్య ప్రజలకు దక్కిన గౌరవంగా భావిస్తున్నారు. ఆర్యవైశ్యులకు ఏ సహాయ సహకారాలు అందించుటలో ముందుండే గౌరీ శంకర్ ఎన్నో ఉన్నత శిఖరాలకు అందుకోవాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్యవైశ్య సోదరులు ఆశిస్తున్నారు.

# యాదవ సంఘం అధ్యక్షునిగా విశ్వేశ్వర యాదవ్

జడ్చర్ల మే 29, (నిజం చెపుతాం)యాదవ సంఘము మున్సిపాలిటీ అధ్యక్షులుగా సీనియర్ న్యాయవాది జి. విశ్వశ్వర్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు యాదవ సంఘము సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.బుధవారం జడ్చర్ల చంద్ర గార్డెన్ లో నిర్వహించిన యాదవ మహాసభలో ఈ ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు.ఉపాధ్యక్షులు గా సోమయ్య యాదవ్, షాగా శ్రీనివాస్ యాదవ్ మరియు సాలెకుల నర్సింహా యాదవ్, ప్రధాన కార్యదర్శి గా చాటామోని రమేష్ యాదవ్, కోశాధికారిగా కుంభం కృష్ణ యాదవ్, ఆరుగురు కార్యదర్శులు, ముగ్గురు గౌరవ సలహా దారులు తో పాటు పదిహేను మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు విశ్వశ్వర్ యాదవ్ మాట్లాడుతూ యాదవ సంఘము అభివృద్ధి కొరకు తాను అన్నివిధాలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.రాజకీయంగా యాదవులు ఎదిగేలా అభివృద్ధి చెందాలని, మున్సిపాలిటీ పరిధిలో ఎవ్వరికి ఎటువంటి ఇబ్బంది కలిగినా తన దృష్టికి తీసుకు వస్తే వెంటనే స్పందించి సమస్య పరిష్కారం దిశగా ప్రయత్నం చేస్తా అన్నారు.



# ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలి..

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**ఎస్.ఐ.ఆర్. కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలి**

**ప్రతి ఇంటికి బీఎల్‌వో చేరుకొని పూర్తి స్థాయిలో పరిశీలన చేయాలి**

**డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలి**

**అభ్యంతరాలు, క్లెయిమ్‌లపై క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించాలి**

**రాజకీయ పార్టీలతో నిరంతర సమన్వయం కొనసాగించాలి**

**ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ లతో వీడియా కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన సీఈఓ**






రామగుండం మే 29,( నిజం న్యూస్)ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.శుక్రవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు,జిల్లా ఎన్నికల అధికారులు,ఎన్నికల నమోదు అధికారులు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం,మ్యాపింగ్ పురోగతిని సమీక్షించారు.జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ తో కలిసి, పాల్గొన్నారు.ఈ సందర్భంగా..రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ,1950 నుంచి ఇప్పటి వరకు దాదాపు 10 సార్లు ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.తెలంగాణ ప్రాంతంలో గతంలో 2002లో ఎస్ఐఆర్ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు.ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా.. శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లు,మరణించిన ఓటర్ల వివరాల తొలగింపు, డబుల్ ఎంట్రీల తొలగింపు జరుగుతుందని తెలిపారు.అక్టోబర్ 1, 2026 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించనున్నట్లు చెప్పారు.జూన్ 24 నుండి,జూలై 25 వరకు బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పూర్తిస్థాయిలో ధృవీకరించాలని ఆదేశించారు.ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని,ప్రతి అర్హ ఓటరిని గుర్తించి జాబితాలో చేర్చాలని తెలిపారు.డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.ఒక కుటుంబ సభ్యులందరూ ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలా చూడాలని,1200 మంది ఓటర్ల సంఖ్య దాటితే కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.ప్రతి బీఎల్‌వో వద్ద ఎన్యుమరేటర్ ఫారాలు తగినంతగా అందుబాటులో ఉండేలా చూడాలని,ఎన్యుమరేషన్ సమయంలో ఎలాంటి ఆధారాలు చూపించాల్సిన అవసరం లేదని తెలిపారు.ప్రతి బీఎల్‌వోకు ఎస్ఐఆర్ నిబంధనలు, విధివిధానాలు,ఫీల్డ్ వెరిఫికేషన్ విధానం, ఫారాల నిర్వహణపై పూర్తి అవగాహన,పట్టు ఉండేలా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.శిక్షణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.జూన్ 24 నుండి,జూలై 25 వరకు బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పూర్తిస్థాయిలో ధృవీకరించాలని ఆదేశించారు.ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని,ప్రతి అర్హ ఓటరిని గుర్తించి జాబితాలో చేర్చాలని తెలిపారు.డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.మ్యాపింగ్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధుల పాత్ర కేవలం ఇళ్ల గుర్తింపు, వ్యక్తుల గుర్తింపుకు మాత్రమే పరిమితం కావాలని స్పష్టం చేశారు.ప్రైవేట్ వ్యక్తులు ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహిస్తున్నారనే భావన ప్రజల్లో కలగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఎన్నికల ప్రక్రియలో పూర్తిస్థాయి నిష్పాక్షికత పాటించాలని తెలిపారు.అన్ని పార్టీలకు సమాన దూరంలో ఉండటమే కాకుండా,అది స్పష్టంగా కనిపించేలా అధికారులు వ్యవహరించాలని ఆదేశించారు.ముఖ్యంగా వీఐపీ,వీవీఐపీ ఓటర్ల పేర్ల మ్యాపింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ప్రముఖుల పేర్లు మిస్ అయ్యాయనే వార్తలు రాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు.అన్ని ప్రభుత్వ ఉద్యోగుల పేర్లు కూడా తప్పనిసరిగా మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవో లు బి.గంగయ్య, సురేష్,అందరు తహసిల్దార్ లు,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం



జడ్చర్ల మే 29, (నిజం చెపుతాం) ఈరోజు జడ్చర్ల మున్సిపాలిటీ కార్యాలయంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ముఖ్య అతిథులు జనంపల్లి అనిరుద్ రెడ్డి శాసనసభ్యులు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో గిరీష్ కమిషనర్ మరియు మేనేజర్ లక్ష్మన్న, వరలక్ష్మి టిఎంసి, శ్వేత టౌన్ ప్రెసిడెంట్, కోనేటి పుష్పలత మాజీ చైర్ పర్సన్, శ్రీ సుదర్శన్ గౌడ్ సింగిల్ విండో చైర్మన్ , చైతన్య చౌహాన్ మాజీ కౌన్సిలర్, శ్రీ కుమ్మరి రాజు మాజీ కౌన్సిలర్, మీనాజ్, మాజీ ఎంపిటిసి అశోక్, మహిళా సంఘాల మహిళా మణులు, ఆర్పీలు, పట్టణ ప్రజలు, మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు

## .పేదల ఆరోగ్య భరోసాకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుంది

**వివిధ మండలాల లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి**



జడ్చర్ల మే 29, (నిజం చెపుతాం) మున్సిపాలిటీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గానికి చెందిన వివిధ మండలాల లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) 25 చెక్కులను జనంపల్లి అనిరుధ్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ వైద్య చికిత్స పొందిన పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోందన్నారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నారని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు తమకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, జనంపల్లి అనిరుధ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బాదేపల్లిలో పాత బజార్ హరిజనవాడ ప్రాథమిక పాఠశాల భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి



జడ్చర్ల మే 29, (నిజం చెపుతాం)80 లక్షల నిధులతో అరబిందో ఫార్మా సి ఎస్ ఆర్ ఆధ్వర్యంలో హరిజనవాడ పాఠశాల నిర్మాణంప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు పేద విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడమే లక్ష్యంవిద్యాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని పాత బజార్ బాదేపల్లిలో సిఎస్ఆర్ ఫౌండేషన్ (అరబిందో ఫార్మా) వారి సౌజన్యంతో నిర్మించనున్న హరిజనవాడ ప్రాథమిక పాఠశాల భవనానికి నేడు జిల్లా కలెక్టర్ శ్రీమతి కుష్బూ గుప్తాతో పాటు అరబిందో ఫార్మా ప్రతినిధులతో కలిసి శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు సి ఎస్ ఆర్ సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేస్తున్నాయని అన్నారు.హరిజనవాడలో నిర్మించనున్న ఈ నూతన పాఠశాల భవనం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, అరబిందో ఫార్మా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో కోట్ల రూపాయల భూకబ్జాకు యత్నం.. పరారీలో వైసీపీ మాజీ ఎమ్మెల్యే: డీసీపీ

**నకిలీ పత్రాలతో గండిపేటలోని భూమి కబ్జాకు యత్నం**

**ముగ్గురిని అరెస్టు చేసినట్లు వెల్లడించిన డీసీపీ**

**మాజీ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు, బొల్లా రమేశ్ పరారీలో ఉన్నట్లు వెల్లడి**

**తహసీల్దారు ఫిర్యాదుతో విషయం వెలుగు చూసిందన్న డీసీపీ**

హైదరాబాద్ ప్రాంతంలో రూ.1,500 కోట్ల విలువైన భూమి కబ్జాకు యత్నించిన ఏపీకి చెందిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పరారీలో ఉన్నారని శేరిలింగంపల్లి డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. డీసీపీ ఈరోజు మీడియా సమావేశం నిర్వహించారు. నకిలీ పత్రాలతో బ్రహ్మనాయుడు, మరికొందరు కలిసి గండిపేటలో భూమి కబ్జాకు ప్రయత్నించారని తెలిపారు. గండిపేట తహసీల్దారు ఫిర్యాదుతో ఈ విషయం వెలుగు చూసిందని అన్నారు.గండిపేట సర్వే నెంబర్ 18లో భూమిని కబ్జా చేసేందుకు నకిలీ డాక్యుమెంట్లు సృష్టించారని డీసీపీ వెల్లడించారు. నకిలీ పత్రాలను సృష్టించిన ముగ్గురు వ్యక్తులు నిమ్మల రాజేశ్ గౌడ్, వేణుగోపాల్, సాయి కిరణ్‌లను అరెస్టు చేసినట్లు చెప్పారు. అయితే మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, బొల్లా రమేశ్ పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ సర్వే నెంబర్‌లోని భూమిని క్రమబద్ధీకరించిందని తప్పుడు జీవోలు సృష్టించారని, ఇవి సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయని అన్నారు. దీంతో అప్రమత్తమైన తహసీల్దారు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.చట్టబద్ధమైన హక్కులు లేకుండానే భూమిని విక్రయించాలని కుట్ర చేసినట్లు విచారణలో వెల్లడైనట్లు డీసీపీ తెలిపారు. ఎకరా భూమిని రూ.3.5 కోట్లకు విక్రయించాలని నిర్ణయించుకున్నారని అన్నారు. కోర్టు ఆదేశాలతో నిందితుల ఇళ్లలో సోదాలు నిర్వహించి బ్యాంకు పాస్ పుస్తకాలు, మొబైల్, ల్యాప్‌టాప్‌లు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ భూమికి సంబంధించి ఇప్పటికే డబ్బులు చేతులు మారినట్లు గుర్తించామని డీసీపీ శ్రీనివాస్ తెలిపారు.

## మద్దిమంచ గ్రామంలో అగ్నికి ఆహుతి అయిన మామిడి తోట.



గార్ల, మే 29, నిజం న్యూస్:-గార్ల మండలం మద్దివంచ గ్రామంలో మే 29న, రైతు అయిన ఎర్రబోయిన బ్రహ్మశీ చెందిన మామిడి తోట, మరియు తాటి చెట్లు సుమారు రెండు ఎకరాలకు పైగా అనుకోకుండా అగ్నికి ఆహుతి బూడిదైపోయినట్లు రైతు సంఘం మండల కార్యదర్శి రాగం రమేష్ తో కలిసి సందర్శించి తెలిపారు.ఈ సందర్భంగా రాగం రమేష్, గ్రామంలోని పలు పెద్దలు మాట్లాడుతూ కాలి బూడిదైనందున, నష్టపోయిన రైతుకు నష్ట పరిహారం కల్పించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## తెలంగాణలో ఉండాలంటే వీసా కావాలా?.. సీఎం రేవంత్‌కు ఏపీ బీజేపీ నేత సూటి ప్రశ్న

**తెలంగాణలో ఉండాలంటే పాస్‌పోర్ట్, వీసా కావాలా అని బీజేపీ నేత విష్ణువర్ధన్ రెడ్డి ప్రశ్న**

**సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌ను బెదిరించిన ఎమ్మెల్యే సామేల్‌పై కేసు పెట్టాలని డిమాండ్**

**హైదరాబాద్‌లో ఏపీ నేతల పెత్తనం ఏంటని ప్రశ్నించిన కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల సామేల్**

**ప్రొఫెసర్ నాగేశ్వర్‌ను ఏపీ పోలీసులు అరెస్ట్ చేస్తారనే ప్రచారంతో మొదలైన వివాదం**

**ఐదు కోట్ల ఆంధ్రులను అవమానించడం న్యాయమేనా? అని విష్ణువర్ధన్ రెడ్డి ఆవేదన**



ప్రొఫెసర్ నాగేశ్వర్‌కు సంబంధించిన వివాదం తెలుగు రాష్ట్రాల మధ్య రాజకీయ దుమారం రేపుతోంది. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల సామేల్ చేసిన వ్యాఖ్యలకు ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి గట్టిగా బదులిచ్చారు. "తెలంగాణలో బతకాలంటే ప్రత్యేక పాస్‌పోర్ట్, వీసా ఏమైనా కావాలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు?" అంటూ ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందించారు.చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లను ఉద్దేశించి 'వెంటనే జూబ్లీహిల్స్ వదిలి వెళ్లిపోవాలి' అంటూ బెదిరింపులకు దిగిన కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల సామేల్‌పై సుమోటోగా కేసు నమోదు చేయాలని తెలంగాణ డీజీపీని విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఒక ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తులకే ఇలాంటి బహిరంగ బెదిరింపులు వస్తే, ఇక తెలంగాణలో సామాన్యుల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ఐదు కోట్ల మంది ఆంధ్రులను అవమానించడమేనని అన్నారు. తెలంగాణ ప్రజలు అందరినీ ప్రేమించే వారని, కానీ కొందరు రాజకీయాల కోసం రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

### వివాదానికి నేపథ్యం ఇదే..

మూడు రోజుల క్రితం ప్రొఫెసర్ నాగేశ్వర్‌ను అరెస్ట్ చేసేందుకు ఏపీ పోలీసులు హైదరాబాద్ వచ్చారంటూ ప్రచారం జరిగింది. దీనిపై కొందరు జర్నలిస్టులతో కలిసి తుంగతుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల సామేల్ స్పందించారు. చంద్రబాబు, పవన్‌లకు హైదరాబాద్‌లో ఏం పని అని ప్రశ్నించారు. తెలంగాణ మేధావులపై అరాచకాలు సాగవని హెచ్చరించారు. బతకడానికి తెలంగాణకు వచ్చిన వారు పద్ధతిగా ఉండాలని, పెత్తనం చెలాయిస్తామంటే ఊరుకునేది లేదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 60 ఏళ్లు పోరాడి సాధించుకున్న తెలంగాణలో మళ్లీ ఆంధ్రా నేతలకు వ్యతిరేకంగా పోరాటం వస్తుందని ఆయన హెచ్చరించడంతో ఈ వివాదం ముదిరింది.

## రైతుల సమస్యల పరిష్కారానికి వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్

**. సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె హైమావతి.**

**. ఏఎంసి గోదాములను వడ్ల నిలువ లేదా కొనుగోలు అవసరరాల వినియోగించుకోవచ్చు.**



దుబ్బాక ఇంచార్జ్ 29(నిజం చెపుతాం )దౌ ల్తాబాద్ మండల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా కలెక్టర్ మేడమ్ దృష్టికి తీసుకెళ్లగా, ఆమె సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు చేపట్టడం అభినందనీయమని దౌ ల్తాబాద్, రాయపోల్ మండల ఏఎంసి చైర్మన్ కనకయ్య యాదవ్ తెలిపారు.ఈ సందర్భంగా రైతుల ప్రయోజనార్థం ఏఎంసి గోదాములను వడ్ల నిల్వ మరియు కొనుగోలు అవసరాల కోసం వినియోగించుకోవచ్చని అధికారులు తెలియజేశారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, వారికి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కనకయ్య యాదవ్, వైస్ చైర్మన్ మద్దెల స్వామి, దౌ ల్తాబాద్ ఎమ్మార్వో,ఏపీఎం దౌల్తాబాద్, ఆర్ ఐ నాగరాజు గారు, రాజెశ్వర్ రావు గారు, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి సహకరించిన జిల్లా కలెక్టర్ మేడమ్‌కుఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## భగ్గుమంటున్న ఎండలు.. ధరలు పెరిగినా దూసుకుపోతున్న అమ్మకాలు!

**ధరల పెరుగుదలను అధిగమించిన డిమాండ్**

ఈ ఏడాది వేసవిలో ముడిసరుకులైన కాపర్, లాజిస్టిక్స్ ఖర్చులు పెరగడంతో ఎలక్ట్రానిక్ కంపెనీలు ఏసీలు, ఇతర కూలింగ్ ఉపకరణాల ధరలను 5 నుంచి 10 శాతం వరకు పెంచాయి. అయినప్పటికీ, భరించలేని వేడిమి నుంచి ఉపశమనం పొందడానికే ప్రజలు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. దీంతో పెరిగిన ధరల ప్రభావం అమ్మకాలపై ఏమాత్రం కనిపించడం లేదు. ముఖ్యంగా ఉత్తర, మధ్య భారతదేశంలో ఈ ధోరణి స్పష్టంగా కనిపిస్తోంది.అమ్మకాల పెరుగుదలలో క్విక్ కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు కీలక పాత్ర పోషిస్తున్నాయి. మదర్ డెయిరీ ఐస్‌క్రీమ్‌ల అమ్మకాలు గత 10 రోజుల్లోనే రెట్టింపు అయ్యాయని, పాల ఉత్పత్తుల అమ్మకాలు 30 శాతానికి పైగా పెరిగాయని తెలిపింది. ఈ సీజన్‌లో అమూల్ ఐస్‌క్రీమ్‌ల అమ్మకాలు దాదాపు 50 శాతం వృద్ధిని నమోదు చేశాయి. కోకా-కోలా వంటి శీతల పానీయాల బ్రాండ్లకు కూడా బలమైన గిరాకీ ఏర్పడింది. వీటితో పాటు, సన్‌స్క్రీన్ వంటి సౌందర్య ఉత్పత్తుల అమ్మకాలు కొన్ని సమయాల్లో 70 శాతం వరకు పెరిగాయి.